# 9 మందికి... సగం మంది లేరు

**వచ్చిన సిబ్బంది 2 గంటలకే జంప్**

**అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు పెట్టలేనంత బిజీగా సచివాలయ సిబ్బంది**

**ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీలో బట్టబయలైన సచివాలయ సిబ్బంది పనితీరు**

**తప్పు చేసిన ప్రతి ఒక్కరికి మెమోలు జారీ చేస్తా.. ఎంపీడీఓ శేషుబాబు**





**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగష్టు 29**

ఉండాల్సింది 9మంది. ఉన్నది ఒక్కరు. 9 మందికి గాను సగం మంది కూడా లేరు. మిగిలిన వారు ఎక్కడికి వెళ్లారు ఎవరికి తెలియదు. వచ్చినవారు రిజిస్టర్ లో సంతకాలు కూడా పెట్టలేదు. అంటే సచివాలయానికి వచ్చినట్టా?. రానట్టా! వస్తే సంతకాలు ఎందుకు పెట్టలేదు. ఇది అయ్యవారిపల్లి సచివాలయ సిబ్బంది పనితీరు. ఎంపీడీవో శేషుబాబు ఆకస్మిక తనిఖీలో బట్టబయలైన సచివాలయ ఉద్యోగుల పనితీరు గుట్టు . పలు పనులు పై వచ్చిన ప్రజలు సచివాలయంలో ఎవరూ లేకపోవడంతో వెనుదిరిగిన వెళ్లి పోయారు. ప్రతిరోజు ఇదే తరహాలో సిబ్బంది పనితీరు ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సచివాలయానికి ఎప్పుడొచ్చినా ఒకరిద్దరు తప్ప మిగిలిన వారు ఉండటం లేదని చెబుతున్నారు. దీంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే అయ్యవారిపల్లి గ్రామంలోని సచివాలయంలో 9 మంది సిబ్బంది కి గాను ఒకరు మాత్రమే ఉండటం ఆశ్చర్యం కలిగించింది. కనీసం సగం మంది కూడా లేకపోవడంతో అనేక రకాల పనులపై అక్కడికి వచ్చిన ప్రజలు వెనుదిరిగి వెళ్ళారు. ఎవరు ఎక్కడికి వెళ్లారనే విషయం తెలియడం లేదు. ఎక్కడున్నారనే విషయం తెలుసుకునేందుకు కనీసం మూమెంట్ రిజిస్టర్ లో కూడా ఎవరూ రాసిలేరు. ఇద్దరు మాత్రమే మూమెంట్ రిజిస్టర్ లో రాసి వెళ్లినట్లు ఎంపీడీవో తెలిపారు . అగ్రికల్చర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్ మాత్రం లీవ్ లో ఉన్నట్లు తెలిపారు. మూమెంట్ రిజిస్టర్ లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ,సెక్రటరీ మాత్రం రాసి ఉన్నారు. వచ్చి వెళ్ళిన వాళ్ళు మాత్రం అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు కూడా పెట్టకుండా తమ మేధావి తనం నిరూపించారు. దీంతో ఎంపీడీవో శేషుబాబు సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు పెట్టలేనంత బిజీగా ఏం పని చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడికి వెళ్లారో తెలియదు. అసలు సచివాలయానికి వచ్చారా రాలేదా అని ఉన్న ఒక్కరినీ ప్రశ్నించారు. వెళ్ళిన వాళ్ళు మూమెంట్ రిజిస్టర్ లో వెళ్లేటప్పుడు రాసి వెళ్లాలని తెలియదా అని సిబ్బంది పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఓ పక్క నిత్యం మొత్తుకోని చెబుతున్నా ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు.


**ఎంపీడీఓ శేషుబాబు వివరణ..:** ఈ విషయంపై పెన్ పవర్ ఎంపీడీఓ శేషుబాబు ను వివరణ కోరగా తొమ్మిది మందికి గాను ముగ్గురు మాత్రమే రిజిస్టర్లో సంతకాల్లో చేశారని చెప్పారు. అంతేకాకుండా వచ్చి వెళ్లిన వారు మూమెంట్ రిజిస్టర్ లో ఒకరిద్దరు తప్ప మిగిలిన వారు సంతకాలు చేయలేదని చెప్పారు. బయోమెట్రిక్ హాజరు చూసి ప్రతి ఒక్కరికి కూడా మెమోలు జారీ చేయడం జరుగుతుందన్నారు. సచివాలయం సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలన్నారు.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

# గాడి తప్పిన వ్యవస్థలను గాడిలో పెడుతున్న బొజ్జల సుధీర్ రెడ్డి

**నియోజకవర్గాన్ని అరాచకం నుండి అభివృద్ధి వైపు తీసుకెళ్తున్న బొజ్జల**

**తెదేపా నాయకులు మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గా ప్రసాద్**



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగస్టు 29**

గత అయిదేళ్ళ పాలనలో శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో గాడి తప్పిన అన్ని వ్యవస్థలను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గాడిలో పెడుతున్నారని, నియోజకవర్గాన్ని గత వైకాపా అరాచక పాలన నుంచి అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని గురువారం నాడు పాత్రికేయుల సమావేశంలో టీడీపీ నాయకులు మాజీ కౌన్సిలర్ నాగామల్లి దుర్గా ప్రసాద్ అన్నారు. శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో గత అయిదేళ్ళ పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ నాయకులు పెద్దఎత్తున భూదందాలకు పాల్పడ్డారని, పేదలను,వెనుకబడిన వర్గాలను బెదిరించి పేదల భూములు లాక్కున్నారని మండిపడ్డారు. వీటన్నిటి పర్యవసానంగా వైసీపీని ఓడించి గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గం నుంచి బొజ్జల సుధీర్ రెడ్డి ని ప్రజలు అత్యధిక మెజారిటీతో పట్టం కట్టారని అన్నారు. ప్రజలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులను గత ప్రభుత్వం కాలరాయగా, నేడు కూటమి ప్రభుత్వం వారి హక్కులను కాపాడుతుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఈ 75 రోజులలోనే, రాజీవ్ నగర్ ఆక్రమణల పై చర్యలు చేపట్టారు, నియోజకవర్గం లోని బి.సి హాస్టలను అభివృద్ధి చెయ్యడం, ఆలయంలో దళారీ వ్యవస్థను కట్టడి చేసి హూండి ఆదాయం పెంపొందించడం జరిగిందని తెలిపారు. శ్రీ కాళహస్తి పట్టణంలో మరుగు కాలువలలోని సిల్ట్ తొలగించడం, అలాగే అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ కోసం ముఖ్యమంత్రి దృష్టికు తీసుకొని పోవడం జరిగిందని దుర్గా ప్రసాద్ తెలిపారు. అలాగే నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్ గా మార్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తు అభివృద్ధి వైపు పరుగులు పెట్టించడం జరుగుతోందని దుర్గా ప్రసాద్ తెలిపారు.

# యువత మాదకద్రవేయులకు దూరంగా ఉండాలి -సీఐ భీమా నాయక్







**పెన్ పవర్ పామూరు ఆగస్టు 29**

విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకి బానిస కావద్దు పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ అన్నారు. పట్టణములోని అక్షర జూనియర్ కళాశాల నందు గురువారం విద్యార్థులకు డ్రగ్స్ మరియు హెల్మెట్ల పైన అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు మరియు చెడు వ్యసనాలకు బానిస కావద్దని విద్యార్థులకు తెలిపారు.

ద్విచక్ర వాహనం పైన హెల్మెట్ లేకుండా ప్రయాణించడం మరియు అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని నడపడం ప్రమాదకరమని విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరగాళ్ల పట్ల బెట్టింగ్ ఆప్ చరవానికి పంపించే లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ భీమా నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షరా విద్యాసంస్థల అధినేత, కరెస్పాం డెంట్ కదిరి రంగారావు, జాజం శ్రీనివాసులు, నాగేంద్ర,, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 29**

విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ లను కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు కె.అచ్చన్నాయుడు తో కందుకూరు నియోజకవర్గం లో చినలాటిరిపి గ్రామం వద్ద మంజూరైన హార్టికల్చర్ యూనివర్సిటీకి నిధులు మంజూరు చేయవలసిందిగా మంత్రి ని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.





# రాష్ట్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధాని పవన్ కళ్యాణ్ ఫోటోలు పెట్టాలి







**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 29**

రాష్ట్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,డిప్యూటి ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,బిజెపి చిత్రపటాలు కూడా ఉంటే బాగుంటుంది ఆ పార్టీల కార్యకర్తల అభి ప్రాయబడుతున్నారని మాజీ ఎమ్మెల్సీ బిజెపి నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. గురువారం బాపట్లలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి కార్యక్రమాలలో అన్నా క్యాంటీన్లలో ప్రధానమంత్రి ఏపీ ఉపముఖ్యమంత్రి చిత్రపటాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరుతున్నాం అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం మొత్తం సంక్షేమం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. ఆంధ్రప్రదేశ్ కు ఎన్డీఏ లో అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఐదు సంవత్సరాలలో మరింత అభివృద్ధి చేసే విధంగా నిధులు ఇచ్చేందుకు ముందుకు వస్తుందన్నారు. గడచిన మూడు నెలలుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి పరిమితులు లేకుండా నిధులు మంజూరు చేస్తుంది. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడానికి కృషి చేస్తుంది. అన్ని విధాలుగా కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుంది. బాపట్ల సూర్యలంక సముద్ర తీరాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం కోసం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. పోలవరం నిర్మాణానికి అవసరమైన నిధులను అన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది. అదే విధంగా రాజదాని నిర్మాణానికి వేల కోట్లు మంజూరు చేసింది. ప్రతి ఇంటికి మంచి నీరు అందించే విధంగా ముందుకు వెళ్తున్నాం. ఇదే విధంగా కేంద్రం రాష్టానికి మరిన్ని నిధులు కేటాయింపు చేస్తుందన్నారు. జనసేన,బిజెపి,తెదేపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది .కేవలం ఐదు సంవత్సరాలు పాలించడానికి కాదు. అన్ని విధాల రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు ఏపీ పోటీపడే విధంగా అభివృద్ధి చేస్తాం. 10 సంవత్సరాల పాటు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉంటేనే రాష్ట్రం మరింత అభివృద్ధి జరుగుతుంది అని పవన్ కళ్యాణ్ ప్రకటించారన్నారు. తెలుగుదేశం పార్టీకి జనసేన, బిజెపి పార్టీ పూర్తి మద్దతు తెలపడంతో పెద్ద ఎత్తున ప్రజలు కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థను నాశనం చేసి కార్యకర్తల్లాగా పోలీసులను వాడుకున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ వారధి అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాష్ట్ర పార్టీ కార్యాలయం,జిల్లా పార్టీ కార్యాలయం,నియోజవర్గం పార్టీ కార్యాలయంలో వారధి కార్యక్రమంలో కేంద్ర మంత్రులు,రాష్ట్ర మంత్రులు, జిల్లా నాయకులు ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని పరీక్షించే మార్గం చూపిస్తాం . సెప్టెంబర్ 2 నుంచి బిజెపి పార్టీ క్రియాశీలక,సాధారణ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరు బిజెపి పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరారు. రాబోయే కొన్ని మాసాల్లో వైసిపి పార్టీ నేలమట్టం అవుతుంది. ఎమ్మెల్సీలు,రాజ్యసభ సభ్యులు త్వరలో పార్టీ నుండి బయటకి వచ్చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని దోచేశారు. సంపాదించిన డబ్బులు వివిధ మార్గాల్లో పెట్టారు. బాపట్ల లో అధికారులు ఎవరైనా ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేస్తే వదిలేదు లేదన్నారు. ప్రజలు ఎవరైనా నా దృష్టికి వస్తె స్వయంగా నేను ప్రజల కోసం పోరాటం చేస్తానని వెల్లడించారు. ప్రజలు అధికారులకు భయపడి డబ్బులు ఇవ్వవద్దు. ప్రభుత్వ పాలనలో మీడియా మిత్రులకు కీలక పాత్ర మీ దృష్టికి వచ్చిన నా దృష్టి తీసుకురండి. గతంలో వేసిన లేఔట్లను చూపించి లేఅవుట్ యజమానులను, కొనుగోలు దారులను, ఇల్లు కట్టుకునే వారిని బెదిరించాలని చూస్తే సహించేది లేదు. చిన్న స్థలం కొనుక్కోవాలని ఇల్లు కట్టుకోవాలని పేదవాడి కళ.. నిబంధన ప్రకారమే అధికారులు పని చేయాలి నిబంధనలు ఉల్లంఘించి తమ ఇష్టం వచ్చినట్టు చేస్తామంటే సహించేది లేదు. ప్రజల నుంచి లంచాలు వసూలు చేయాలని ఏ అధికారి చూసిన ఏసీబీకి పట్టిస్తాం. ప్రజలు కూడా అధికారులకు లంచాలు ఇవ్వద్దు లంచం తీసుకోవడం ఎంత తప్పో ఇవ్వడం కూడా అంతే తప్పు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలు స్వచ్ఛందంగా అధికారులు ద్వారా పనులు చేయించుకోవాలి. అధికారులు చేయలేని పనులకు పట్టు పట్టి తమ పని చేయాల్సిందే అని ప్రజలు కూడా అధికారులు ఇబ్బంది పెట్టవద్దు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు గౌరవమైన పాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ ,ప్యార్లీ సునీల్ రాష్ట్ర ట్రెజరర్ కృష్ణ చైతన్య, రామకృష్ణ కొండారెడ్డి అనిల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్థలం ఉన్నవారికి సొంతింటి నిర్మాణానికి రూ.4లక్షల సాయం

## చిలకలూరిపేట శివప్రియనగర్‌ను సందర్శించిన ప్రత్తిపాటి







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 29**

రాష్ట్రంలో స్థలం ఉండి ఇంటినిర్మాణం కోసం చూస్తున్న వారి సొంతింటి కల నెరవేర్చడానికి రూ. 4లక్షల వరకు ప్రభుత్వం నుంచి సాయం అందుతుందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. స్థలం ఉండి, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవారు ఇందుకోసం అర్హులు అవుతారని, ఆ దిశగా ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన కూడా చేశారని గుర్తు చేశారు. ఆ మేరకు త్వరలోనే అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం, ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. స్థలాలు ఉన్నవారికి తప్పక సాయం అందుతుంద ని తెలిపారు. చిలకలూరిపేట పురపాలక వైసీపీ ఛైర్మన్ షేక్ రఫాని, 8మంది కౌన్సిలర్లు కూడా తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణాణం అన్న ఆయన ఇంకా నలుగురైదుగురు కౌన్సిలర్లు చేరడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మంచి వ్యక్తులు, తెలుగుదేశం పార్టీకి ఉపయోగపడతారని అనుకునే వారిని తప్పక ఆహ్వానిస్తామన్నారు. గురువారం స్థానిక శివప్రియనగర్‌ను ప్రత్తిపాటి సందర్శించారు. ప్లాట్ల యజమానుల సంఘం సభ్యులతో మాట్లాడారు. వెంచర్‌లో కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. అనంతరం ఈ మేరకు మీడియాతో మాట్లాడారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. శివప్రియ నగర్ వెంచర్ వేసి దాదాపు 25 ఏళ్లు అవుతుందని, అప్పుడు డీటీసీపీ పంచాయతీ లేఅవుట్‌గా ఏర్పాటు చేశారన్నారు. సుమారు 40 ఎకరాలు 613 మంది పేద, మధ్య తరగతి వాళ్లు ఈ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా ఎవరి ప్లాట్ ఎక్కడ ఉందో కూడా సరైనటువంటి హద్దులు గానీ ఈ ప్లాట్ నాదీ అని చెప్పుకునే పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో అయినా వారి సమస్యల్ని పరిష్కరిస్తామని 650 మంది ఎక్కడెక్కడా ఉన్నవారు నాటి రిజిస్ట్రేషన్ పత్రాలతో వస్తే ప్లాట్లు స్వాధీనం చేయడానికి శివప్రియనగర్ కమిటీ సిద్ధంగా ఉందని, దానికి ప్రభుత్వం కూడా పూర్తిగా సహకారం అందిస్తుం దన్నారు. అక్కడ సరైన రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, నీటి సరఫరా వంటి వసతులు లేవని.. ముఖ్యమంత్రితో మాట్లాడి అవన్నీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. వారు తెల్ల రేషన్ కార్డుదారులు అయితే వారికి ప్రభుత్వం నుంచి ఇల్లు కూడా మంజూరు చేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు లేనివారికి అవసరమైతే బ్యాంకులతో మాట్లాడతామన్నారు. ఈ 40 ఎకరాల్లో 650 ఇళ్ళ నిర్మాణం జరిగి అభివృద్ధి చెందితే చిలకలూరిపేటలో మరో పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు అవకాశం ఉందన్నారు. 10 మంది కలిసి అపార్ట్‌మెంట్లు కట్టుకుంటే కూడా చాలా సౌకర్యవంతంగా ఉండే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎక్కడ ప్లాట్ల కొనుగోలుదారులు ఉన్నారో వారంతా వచ్చి కమిటీని సంప్రదిస్తే ఒకరోజు అందరినీ పిలిచి సమావేశాన్ని ఏర్పాటు చేసి దీనికి ఒక రూపకల్పన చేయాలనేది ప్రభుత్వం ఉద్దేశమని చెప్పారు. ఎవరైతే కొనుగోలు చేశారో వారు నష్టపోకుండా పెరిగిన ధరలు చూసుకుంటే కొంతమేర వారికి లబ్ధిచేకూరే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శివప్రియనగర్‌లో ప్లాట్లు కొన్న ప్రతిఒక్కరిని కోరుతున్నట్లు తెలిపారు.

# భూమిని వదిలి వెళ్లకపోతే చంపేస్తామని బెదిరింపులు!

## వృద్ధురాలి కుటుంభంపై దౌర్జన్యం



**పలమనేరు ఆగస్టు 29, (పెన్ పవర్):**

భూమిని వదిలి వెళ్లకపోతే చంపేస్తామని బెదిరించడమే కాకుండా,వృద్ధురాలి కుటుంభంపై దౌర్జన్యం చేసిన సంఘటన పలమనేరు నియోజకవర్గ పరిధి పెద్దపంజాని మండలం, నాగిరెడ్డిపల్లె రెవెన్యూ సుద్దగుండ్లపల్లె గ్రామంలో గురువారం జరిగింది. ఈమేరకు బాధితురాలు లక్ష్మమ్మ మాట్లాడుతూ ..తన భర్త రామయ్య పేరిట అసైన్డ్ భూమి సర్వే నెంబర్ 497/1,2 లో 3ఎకరాల 25సెంట్లు ఉంది. గత మే నెల 1వతేదీ నా భర్త మృతి చెందారు. ఈక్రమంలో గ్రామానికి చెందిన మల్లికార్జున (మల్లప్ప),సుబ్బమ్మ,కుమార్,మునెమ్మ,సుబ్రహ్మణ్యంలు మా భూమిపై కన్నేసి ఎలాగైనా ఆక్రమించుకోవాలని గురువారం నాపై మరియు నా కుమారుడు,కుమార్తె లైన రెడ్డప్ప, అలివేలమ్మ లపై అకారణంగా దాడిచేయడమే కాకుండా,మల్లికార్జున అనే వ్యక్తి మాపొలం వద్ద కత్తితో మమ్మల్ని చంపేస్తామంటూ వెంటాడాడని వాపోయింది. మల్లికార్జున(మల్లప్ప)తో మాకు ప్రాణాపాయం ఉంది. ఈ సంఘటనను బట్టి మల్లికార్జున అనే వ్యక్తి ద్వారా నాకు మరియు నాకుమారుడు,కుమార్తె లకు ప్రాణాపాయం ఉంది. కావున అధికారులు చొరవ తీసుకుని అతని నుండీ మమ్మల్ని రక్షించాలని భాదితురాలు లక్ష్మమ్మ, రెడ్డప్ప,అలివేలమ్మలు కోరారు.

# 31వ తేదీన సామాజిక పెన్షన్లు పంపిణీ

### సెప్టెంబర్ ఒకటి ఆదివారం కావటంతో

### ఒకరోజు ముందే పెన్షన్లు పంపిణీ ఆదేశాలు

### సామాజిక పెన్షన్దారులందరూ శనివారం నాడే పెన్షన్లు పొందాలి



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 29**

కొమరోలు మండలంలోని సామాజిక పెన్షన్ దారులందరికి ఈ నెల 31వ తేదీ శనివారం పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లుగా కొమరోలు ఎంపీడీవో నరసయ్య తెలిపారు. సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో పెన్షన్ దారులకు ఒకరోజు ముందే శనివారం నాడు పెన్షన్ పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆయన చెప్పారు. అందువల్ల నెల 31వ తేదీ శనివారం నాడే మండలంలోని సామాజిక పెన్షన్దారులందరికీ పెన్షన్లను ఇంటి వద్ద పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. కావున అన్ని రకాల సామాజిక పెన్షన్దారులు ఈ నెల 31వ తేదీ శనివారం తమ ఇళ్ల వద్ద ఉండి పెన్షన్లు అందుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# పల్లికోనలో పోలేరమ్మ జాతర మహోత్సవం



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 29**

మండలంలోని పల్లికోన గ్రామంలోని గౌడ పాలెం లో వేంచేసి పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవం శ్రావణ మాస సందర్భంగా గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పడమట వెంకటేశ్వరరావు దంపతులు ఆధ్వర్యంలో గౌడ సంఘ సౌజన్యంతో పెద్ద పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగానిర్వహించారు. కనక తప్పెట్లు, మేళతాళాల తో అమ్మవారికి ఆడపడుచులు పసుపు, కుంకుమలు సమర్పించుకున్నారు. సంఘ పెద్దలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు. నైవేద్యాలు





సమర్పించుకున్నారు. కమిటీ పెద్దలు అద్దంకి శరత్,ఉయ్యూరు అంకారావు,కొప్పుల గోపి,మల్లు ప్రసాద్, ఏమి లేని శివ గోపి,రాయన ప్రసాదరావు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి పుల్లారావు పై జరుగుతున్న దుష్ప్రచారంలో భాగంగానే వారి సతీమణి పై నిరాధార వార్తలు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 29**

స్థానిక శాసనసభ్యులు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకట కుమారి పై నిన్న,ఈరోజు కొన్ని వార్త పత్రికల్లో వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం. ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటి రోజు నుండి వెంకట కుమారి హైదరాబాదులోనే ఉంటున్నారు. సోమవారం కొన్ని ముఖ్యమైన వివాహ వేడుకలలో పాల్గొనడానికి చిలకలూరి పేటకు రావడం జరిగింది. ఈ విషయం నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీకి చెందిన వారందరికీ తెలుసు. మంగళవారం నాడు వెంకట కుమారి పుట్టినరోజు కూడా కావడంతో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వారి ఇంటికి వచ్చి వారికి శుభాకాంక్షలు తెలియజేసే క్రమంలో యాదృచ్ఛికంగా ఇదే సమయంలో నియోజకవర్గంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, ఆక్రమణల తొలగింపు వంటి పలు ప్రజా సంబంధిత అంశాలపై చర్చించడానికి నియోజకవర్గ పరిధిలోని పోలీసు అధికారులతో పత్తిపాటి పుల్లారావు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశం జరుగుతున్న సమయంలో మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును ఆమె కట్ చేస్తున్న సమయంలో అక్కడే ఉన్న పోలీసు అధికారులు కూడా మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే సతీమణి వెంకట కుమారి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారనీ. అంతేగాని ఉద్దేశపూర్వకంగా అధికారులు వచ్చి ఆమె పుట్టినరోజు వేడుకలను నిర్వహించలేదు. ఎన్నికల ఫలితాలు తర్వాత హైదరాబాదులో ఉంటున్న వెంకట కుమారి అధికారులు బదిలీలను పర్యవేక్షించారనే వార్త పూర్తిగా సత్య దూరము. ఆమె అసలు రాజకీయ కార్యకలాపాలలో గాని,అధికార వ్యవహారాలలో గానీ జోక్యం చేసుకోవడం లేదన్న విషయం చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలందరికీ స్పష్టంగా తెలుసునని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా పుల్లారావు వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడానికి నిరాధారమైన వార్త కథనాలను రాయడం సరికాదు. వాస్తవ అంశాలపై స్పష్టత లేకుండా, వ్యక్తిగత వివరణలు తీసుకోకుండా వార్త కథనాలు రాయడం ఏమాత్రం సమంజసం కాదు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సీఐ



**పీసీపల్లి పెన్ పవర్ ఆగస్టు 29**


స్థానిక పీసీపల్లి పోలీసుస్టేషన్ ను కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ ఖాజావలి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని పెండింగ్ కేసుల వివరాలను ఆరా తీసి త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. పాత నేరస్తులు రౌడీషీటర్లపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే చోట కారణాలు గుర్తించి ప్రమాదాలు చోటుచేసు కోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్ నిషేధిత గుట్కా లాంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదంమోపాలని, గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు.

# రుద్రాక్ష వైభవం ప్రాంగణాన్ని ప్రారంభించిన చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య




**చీరాల, ఆగస్టు29, పెన్ పవర్**

చీరాల పేరాల సొసైటీ బిల్డింగ్ సమీపంలో, ఆధ్యాత్మిక దైవిక వస్తు నిలయం అయిన రుద్రాక్ష వైభవం ప్రాంగణాన్ని, ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య (ఎం.ఎం.కొండయ్య)ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ,గురూ జీ బ్రహ్మశ్రీ శ్రీకృష్ణ చాముండేశ్వ ర మహర్షి దివ్య నేతృత్వంలో, రుద్రాక్ష వైభవం ను హైదరాబాద్ లో స్థాపించి, దాని బ్రాంచ్ ను చీరాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమా జానికి ఆధ్యాత్మికత చాలా ము ఖ్యమని, మనిషి దైవ చింతన తో వుండాలంటే,ఇలాంటి సేవా సంస్థలు ఇంకా



నెలకొల్పాలని, మహర్షి సేవలను కొనియాడా రు. విశ్వధర్మ సేవారత్న, రుద్రాక్ష భారతి శ్రీ కృష్ణ చాముండేశ్వర మహర్షి ఆధ్యాత్మిక సేవలు అం దిస్తున్నారని, రుద్రాక్షలు, సాల గ్రామాలు, జాతి రత్నాలు, మ హర్షి హోమ ద్రవ్యం, పూజ, దేవ తల విగ్రహాలు, జపమాలలో జాతక పరిశీలన, పరిహారాలు ఇక్కడ ప్రత్యేకత అని నిర్వాహ కులు వివరించారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, జన సేన నేత ఆలా అనిల్ కుమార్, ప్రముఖ ఆస్ట్రాలజర్ వెంకటేశ్వర్లు, ము న్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ సూ రగాని లక్ష్మీ,ఆయా రంగాల ప్రముఖులు, టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాకర పంటపై రైతులు అప్రమత్తంగా ఉండండి

## ఉద్యాన శాఖ అధికారి శ్వేత

**పెన్ పవర్, కంభం ఆగస్టు 29**

కాకర పంట సాగు చేసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉద్యాన శాఖ అధికారి శ్వేత వెల్లడించారు గురువారం కంభం నాగులవరం గ్రామంలోని కాకర పంటను పరిశీలించడం జరిగింది. అక్కడక్కడ ఎండు తెగులు గుర్తించడం జరిగింది. తెగులు సోకిన తీగలు వడలిపోయి అకస్మాత్తుగా ఎండిపోతాయి. ఆకులు వాడిపోతాయి. ఈ శిలీంద్రం భూమిలో ఉండి వాపిస్తూ ఉంటుంది నివారణకు బోర్డు మిశ్రమం 1% కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటర్ నీటికి 2 గ్రాములు చొప్పున కలిపి ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ నేలతడిచేలా పోయాలి. పది రోజుల వ్యవధిలో 2-3 సార్లు చేయాలి. ఈ సిలింద్రం భూమిలో ఉంటుంది కనుక పంట మార్పిడి చేయాలి. ఆఖరి దిక్కులో వేప పిండి 250 కేజీ /వేసి కలియదుండాలి. పంట వేసిన తర్వాత ట్రైకోడెర్మ విరిడి అనే కల్చర్ను భూమిలో పాదుల దగ్గర వేయమని తెలియచేయడమైనది. పంట సాగు రైతులు ఈ విషయాలను గుర్తించాలని శ్వేత కోరారు.

## ఆదర్శప్రాయుడు కాటూరి
### రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి గునుపూడి భాస్కర్



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 29**

అందరికీ ఆదర్శప్రాయుడు కాటూరి నారాయణస్వామిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ అభివర్ణించారు దివంగత మాజీ మంత్రి కాటూరి నారాయణ స్వామి 14వ వర్ధంతి సందర్భంగా గురువారం నాడు స్థానిక చిన్న బస్టాండ్ సెంటర్ లోని కాటూరి నారాయణస్వామి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ కాటూరి నారాయణస్వామి చేసిన సేవలను గుర్తు చేశారు మంత్రిగా రాష్ట్రానికి, పొదిలి ప్రాంతానికి నారాయణస్వామి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, ఆర్యవైశ్య సంఘం నాయకులు సామి రాజా, తోపాటు పలువురు పాల్గొన్నారు.

## వాడవాడలా పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పండుగలా చేద్దాం

**ప్రజల్లోకి పవన్ కళ్యాణ్ ఉన్నతమైన ఆలోచనలు తీసుకువెళ్లాలి**
**పవన్ అభిమానులు క్లీన్ ఆంధ్రా, గ్రీన్ ఆంధ్రా పాల్గొనాలి**
**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 29:**

పర్యావరణ ప్రేమికుడు, జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, అదే పవన్‌కు మనం ఇచ్చే కానుక అని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ “సమాజాన్ని ఎంతో ఇష్టపడే నాయకుడిగా, ప్రకృతిని అమితంగా ప్రేమించే వ్యక్తిగా పవన్ కళ్యాణ్ ఆలోచనలు, ఆశయాల మేరకు ఆయన పుట్టిన రోజున క్లీన్ ఆంధ్ర, గ్రీన్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని పార్టీ అధినాయకత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఇందుకు తగ్గట్లు ప్రజలంతా మెచ్చేలా కార్యక్రమాలు చేయటానికి, . క్లీన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కాలువలను శుభ్రం చేయడం, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయడం, స్కూళ్లు, ఇతర ప్రాంతాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉండేలా చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని జనసేన పార్టీ నాయకులు సూచించారని పేర్కొన్నారు.

**ఈ జన్మదిన వేడుకలు అత్యంత ప్రత్యేకత..**

ఈ ఏడాది జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహించుకొనే జన్మదిన వేడుకలకు ప్రత్యేకత ఉందని బాలాజి వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీ అధినేతగా, అంతకుమించి ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ జరుపుకోనున్న తొలి బర్త్‌డే సెలబ్రేషన్స్ ఇవేనని పేర్కొన్నారు. ఆయన సారథ్యంలో జనసేన పార్టీ మొత్తం 21 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయగా.. అన్నింట్లోనూ తిరుగులేని మెజారిటీతో గెలిచింది. నూటికి నూరు శాతం స్ట్రైక్ రేట్‌ను నమోదు చేసిందని గుర్తు చేశారు. జనసేన పార్టీ కీలక పిలుపునిచ్చిందని వెల్లడించారు. గ్రీన్ ఆంధ్రలో భాగంగా సామాజిక అటవీ విభాగం నుంచి మొక్కలను తీసుకొని.. వాటిని అవసరం అయ్యే ప్రాంతాల్లో నాటాలని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారని పేర్కొన్నారు. రోడ్లకు ఇరువైపులా, డివైడర్లలో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రజలను కూడా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి, భవిష్యత్తుకు ఉపయోగపడేలా ఓ ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు రూపొందించుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహితంగా మీ ప్రాంతాలను తీర్చిదిద్దడంపైనా అవగాహన కల్పించాలన్నారు. . ప్రజల్లోకి పవన్ కళ్యాణ్ ఉన్నతమైన ఆలోచనలు వెళ్లడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా చేసే ఈ కార్యక్రమాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. . అంతా మెచ్చేలా, అందరికీ నచ్చేలా సెప్టెంబరు 2వ తేదీన వాడవాడలా పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పండుగలా చేద్దామని బాలాజి పిలుపు నిచ్చారు.

# వెళ్లేవారు కాదు ఉండే వారెవరో వైకాపా లెక్క చూసుకోవాలి

**చిలకలూరిపేట పురపాలక వైకాపా ఛైర్మన్ షేక్ రఫాని తెదేపాలో చేరిక**
**ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో తెదేపాలో చేరిన రఫాని**
**ఈ ప్రాంత అభివృద్ధి లో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఒక మైల స్టోనగా చరిత్రలో నిలిచే పనులు తన సుదీర్ఘ కాల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఉన్నాయి ఛైర్మన్ రఫాని**







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 29**

పార్టీని చీకొట్టి వెళ్లిపోయే వారికంటే వారితో ఉండేవారెవరో వైకాపా, జగన్ రెడ్డి లెక్క చూసు కోవాలని ఎద్దేవా చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. నూతన ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలై అయిన కానీ కూటమి ప్రభుత్వంపై కుట్రలు చేయడంలోనూ అతడు చూపే శ్రద్ధ సొంత పార్టీపై కొంతైనా పెడితే వాళ్లకీ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోకుండా, ప్రజలు చీకొట్టిన తప్పుడు ప్రచారాల రాజకీయాలు మానుకోకుండా ఇదే పరిస్థితి కొనసాగితే వైకాపా పూర్తిగా అంతర్ధానమైనా ఆశ్చర్య పోనావసరం లేదన్నారాయన. చిలకలూరిపేట పురపాలక వైకాపా ఛైర్మన్ షేక్ రఫాని గురువారం తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో రఫాని, ఆయన అనుచరవర్గం తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విధానాలు నచ్చి చిలకలూరిపేట అభివృద్ధి కోసమే తెదేపాలో చేరినట్లు ఈ సందర్భంగా తెలిపారు చిలకలూరిపేట మున్సిపల్ ఛైర్మన్ రఫాని. ఈ నెల 12న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన ప్రత్తిపాటి పుల్లారావు పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు. ఆయన అక్కడ మాట్లాడిన విధానానికి వ్యక్తిగతంగా ఆకర్షితులయ్యానని అంతేకాకుండా ఈ ప్రాంత అభివృద్ధి లో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఒక మైల స్టోనగా చరిత్రలో నిలిచే పనులు తన సుదీర్ఘ కాల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఉన్నాయని సందర్భం వచ్చింది కాబట్టి మీ దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో తనను దగ్గరికి తీసుకొని పలకరించిన విధానం వ్యక్తిగతంగా తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఆ సందర్భంగానే చిలకలూరిపేట పట్టణ అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దామని ప్రత్తిపాటి సూచించారని, వైసీపీ వారు ఎవరొచ్చినా తనకేమీ అభ్యంతరం లేదని చెప్పారన్నారు. పట్టణ అభివృద్ధికి అందరం కలసి పన చేద్దామని సూచించారన్నారు. దానికి అనుగుణంగానే ఈరోజు ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. అదేవిధంగా అమృత్ కావచ్చు టిడ్కో ఇళ్లు కావచ్చు మరెన్నో పథకాలు ఆగిపోయి ఉన్నాయని, వాటిని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలంటే వారితో పాటు తాను కూడా పయనించాలనే ఈ నిర్ణయం తీసుకున్నానని అంతే తప్ప తనకు ఎక్కడా ఎలాంటి ప్రేరేపణ మరొకటి లేదన్నారు. తన నిర్ణయాన్ని పట్టణ ప్రజలంతా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

### యాదృచ్ఛికంగా జరిగిన సంఘటనపై
# ఇంత దుమారం బాధాకరం

**కొన్ని పత్రికలు, మీడియా ఛానళ్లలో వచ్చిన వార్తల్ని తీవ్రంగా ఖండించిన ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 29**

యాదృచ్ఛికంగా జరిగిన ఒక సంఘటనపై వివాదం చేయడం, ఇంత దుమారం, తప్పుడు ప్రచారం జరగడం బాధాకరం అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. బుధవారం, గురువారం కొన్ని పత్రికలు, మీడియా ఛానళ్లలో వచ్చిన వార్తల్ని తీవ్రంగా ఖండిస్తున్నానని, అవాస్తవమైన వార్తలు రావడం విచారకరం అన్నారు. ఇటువంటి అసత్య ప్రచారాలు కొంత బాధ కలిగిస్తున్నాయన్నారు. మా కుటుంబసభ్యుల మీద వచ్చిన వార్తలకు సంబంధించిన పరిణామాలు ఆరోజు అనుకోకుండా జరిగాయి తప్ప మరొకటి కాదన్నారు. ఆరోజు చిలకలూరిపేట పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై సమీక్షించడానికి పోలీసులను రమ్మని పిలవడం జరిగిందని, సీఐలు, ఎస్సైలు వచ్చినప్పుడు మండల పార్టీ నాయకులు కేక్ తీసుకొచ్చినప్పుడు పోలీసులు అక్కడ నిలబడటం యాదృచ్ఛికం తప్ప కావాలని రావడం గానీ బహిరంగ ప్రదేశాల్లోనే కాదన్నారు. దాన్ని కూడా తాను సమర్థించడం లేదన్నారు. కానీ కొందరు దాన్ని కూడా మరో రకంగా చిత్రీకరించి బదిలీల్లో జోక్యం చేసుకుంటున్నారని, అక్రమ వ్యాపారాలకు కొమ్ము కాస్తున్నారని పత్రికల్లో రావడం బాధ కలిగించిందన్నారు. తన కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోనే ఉంటున్నారని అక్కడ ఉంటున్నవారిపై ఇలా బురద జల్లడం సరికాదని, వాస్తవాలు తెలుసుకోకుండా అందరిలో చర్చకు పెట్టి ప్రతిష్ఠను దెబ్బతీయడం బాధాకరమని వాపోయారు ప్రత్తిపాటి. ఎక్కడైనా బదిలీల్లో తన కుటుంబ సభ్యుల జోక్యం ఉంటే నిరూపించాల ని కోరుతున్నానని, నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికే కాదు పార్టీకి కూడా రాజీనామా చేస్తానన్నారు. తన వల్ల పార్టీకి నష్టం జరగడానికి వీల్లేదని, ఎమ్మెల్యే పదవికి కూడా మచ్చ పడటానికి వీల్లేదని, ఈవిషయంలో చాలా స్పష్టంగా ఉన్నామన్నారు. రాజకీయాల్లో జీవితాలను త్యాగం చేశామని, ఎన్నో రకాలుగా ఆర్థికంగానూ ఇబ్బందులు పడ్డామన్నారు. నష్టపోయిన, అనేక ఇబ్బందులు పడిన నాయకుల్లో కావచ్చు టాప్ టెన్‌లో ఉండేవారిలో తాను ఉన్నానన్నారు. ఐదేళ్లలో వైసీపీ, దాని అనుబంధ పత్రికలు, ఛానళ్లలో అనేక రకాల అవాస్తవాలు ప్రచురించి అప్రతిష్ఠ పాలుజేశారని, తప్పుడు వార్తలు, అవాస్తవాలు రాశారని, అయినా ఏ ఒక్కటీ జగన్‌రెడ్డి ప్రభుత్వం నిరూపించలేక పోయిందన్నారు. చివరికి తన కుమారుడిని అక్రమ కేసులో ఇరికించి కోర్టు చీవాట్లు కూడా తిన్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం తమ కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోనే ఉంటున్నారని, కమ్మవారిపాలెంలో చంద్ర శ్రీనివాసరావు కుటుంబంలో వివాహ రిసెప్షన్‌కు రావడం జరిగిందని తెలిపారు ప్రత్తిపాటి. ఆ తెల్లారే పుట్టినరోజు వచ్చిందని, చిలకలూరిపేటలో తానే ఎప్పుడూ జన్మదిన వేడుకలు జరుపుకోలేదని తెలిపారు. తమ కుటుంబంలో అలాంటి వాటిని ఇష్టపడరని పేర్కొన్నారు. మంగళవారం జరిగింది కూడా కాకతాళీయంగా జరిగిందే తప్ప పుట్టినరోజు వేడుకలు కాదన్నారు. పత్రికలు, ఛానళ్లను తాను బ్లేమ్ చేయడం లేదని, కరెక్షన్ చేయాల్సిన బాధ్యత తనపై ఉందని, కాబట్టే కరెక్షన్ చేస్తున్నానని తెలిపారు. తనవైపు నుంచి వివరణ ఇవ్వాల్సిన అవసరం కూడా ఉందన్నారు. లేనటువంటి తన కుటుంబసభ్యులను ఇక్కడ ఉన్నట్టు చిత్రీకరించడం, హైదరాబాద్‌లో ఉంటా ఉంటే అన్నింట్లో జోక్యం అని రాశారని, ఏ ఒక్క అధికారి బదిలీలోనైనా వారి జోక్యం ఉంటే నిరూపించాలన్నారు. కొత్తగా ప్రభుత్వం అధికారంలో కి రావడంతో ఎమ్మెల్యేలపై బురదజల్లడం సర్వసాధారణం అయిపోయిందని, సాయి కార్తీక్ సిటీ సెంటర్ విషయంలో కూడా తనపై బురద జల్లుతున్నారని, డబ్బులు ఇచ్చినవాళ్లు, తీసుకున్న వాళ్లు మాత్రం బాగానే ఉన్నారని, మధ్యలో ఎమ్మెల్యేకు ఏం సంబంధం ఉందన్నారు. సోషల్ మీడియాలో ఏది పడితే అది పోస్ట్ చేసి బురదజల్లడమేనా అని ప్రశ్నించారు. ఆర్థిక

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలును సత్కరిస్తున్న యాక్ తలీబేగ్



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 29**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని భట్టిప్రోలు గ్రామానికి చెందిన,జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు, బిజెపి నాయకులు యాఖ్ తలి బేగ్, పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ లు గురువారం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆమె కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు.రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన వారికి తెలిపారు.ఈ సందర్భంగా 18 మందిని క్రియాశీలక సభ్యులుగా సభ్యత్వ నమోదు చేయించారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుకి వ్యతిరేకంగా బషీర్ బాగ్ లాంటి ఉద్యమానికి సిద్ధం కావాలి...

### సిపిఎం పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 29**

విద్యుత్ చార్జీలు పెంపుదల, స్మార్టు మీటర్ల బిగింపుకు వ్యతిరేకంగా 24 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బషీర్ బాగ్ లో జరిగిన ఉద్యమం లాంటి ఉద్యమానికి సిద్ధం కావాలని సిపీఎం పల్నాడు జిల్లా కారుదర్శి వర్గసభ్యులు యస్.ఆంజనేయులు నాయక్ పిలువు నిచ్చారు. ఎన్.ఆర్.టి. సెంటరులో గల సిపిఐ కార్యాలయంలో 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ఉద్యమంలో మరణించిన అమర వీరుల 24వ సంస్మరణ సభ గురువారం జరిగింది. ఈ సభకు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పేరు బొయిన వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిధిగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కుల సంఘ నాయకులు మాట్లాడుతూ ముందుగా అమరులకు విప్లవ జోహార్లు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ ఆనాడు జరిగిన ఉద్యమంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ప్రభుత్వం గుర్రాలతో ఉద్యమకారులను తొక్కించిందన్నారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణులు మరణించటమే కాకుండా ఆ ఉద్యమంలో అనేకమంది ఉద్యమకారులు,వామపక్ష నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున గాయపడ్డారని ఆయన అన్నారు.అప్పటినుండి విద్యుత్ రంగంలో సంస్కరణలను తాత్కాలికంగా నిలుపుదల చేసి బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో తిరిగి అదే సంస్కరణలను అమలు చేస్తుంది.రాష్ట్ర ప్రభుత్వాలు వాళ్ళకి వత్తాసు పలకటం తోపాటు ఆవిధానాల్ని ఆంధ్ర రాష్ట్రంలో తూచా తప్పకుండా అమలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికే ట్రూ ఆప్ చార్జీల పేరుతో పెద్ద ఎత్తున వసూలు చేసి గత ఐదు సంవత్సరాలలో రాష్ట్ర ప్రజలపై 32 వేల కోట్ల రూపాయలు అదనపు భారం వేసారని ఆయన మండిపడ్డారు.2011 విద్యుత్ చట్ట సవరణ పేరుతో జెన్కో, ట్రాన్స్కో, డిస్కాం ఈ మూడు విభాగాలను అదాని,టాటా లాంటి కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పి పూర్తిగా ప్రైవేటుపరం చేసిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో వసూలు చేసిన ట్రూ ఆఫ్ చార్జీలను పూర్తిగా రద్దు చేస్తామని అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ పేరుతో ఏడు మెగావాట్ల సోలార్ విద్యుత్ ని 25 సంవత్సరాల పాటు సరఫరా చేసే ఒప్పందాన్ని అధాని కంపెనీతో చేసుకుందని,ఈ విద్యుత్తు రాజస్థాన్ నుంచి సరఫరా చేయటానికి 25 సంవత్సరాలు పాటు ట్రాన్స్మిషన్కు లక్షల కోట్ల రూపాయల్లో చెల్లించాలని, అదేవిధంగా విద్యుత్ పంపిణీ సంస్థలకు ఈ ఐదు సంవత్సరాల కాలంలో సబ్సిడీ బకాయిలు 12,681 కోట్ల రూపాయలు, ప్రభుత్వ కార్యాలయాలు వాడుకున్నటువంటి పెండింగ్ బిల్లులు 15,157 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని,మొత్తం మీద విద్యుత్ సంస్థకి 1,12,422 కోట్ల రూపాయలు అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని ఈ అప్పులను తీర్చడానికి ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు వేసిందని అన్నారు.దాన్లో భాగంగా స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ మోటార్లకు మీటర్లు తెచ్చారన్నారు.ఈ విధానాలను వ్యతిరేకించిన ఆనాటి ప్రతిపక్ష టీడీపీ ఈరోజు అధికారంలోకి వచ్చిన తర్వాత అదే విధానాల్ని కొనసాగిస్తుందని ఆయన మండిపడ్డారు.ఈ రోజున విశాఖపట్నంలో ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు ప్రవేశపెట్టడం దుర్మార్గమన్నారు రాష్ట్ర మొత్తం స్మార్ట్ మీటర్లు బిగించి 93 నెలల పాటు మీటర్లకు అయ్యే ఖర్చులు నెలవారీగా ప్రజల వద్ద నుండే వసూలు చేయబోతుందన్నారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఇన్ని తరగతుల ప్రజానీకం ఎంతో ఇబ్బందులు పడతారన్నారు. అంతేకాకుండా మన రాష్ట్రంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న సుమారు 36,000 మంది విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు రోడ్డున పడతారన్నారు.ఇదే పల్నాడు జిల్లాలో వెల్దుర్తి మండలం లాంటి ప్రాంతాల్లో 1000 నుండి 1200 అడుగుల లోతులో బోరు బావులు తీస్తే కానీ నీరు పడుతుందని బోరు ద్వారా ఆ నీటిని తీసి పంటలకు ఉపయోగించుకోవాలంటే సుమారుగా పంట పూర్తయ్యే కాలం నాటికి 30,000 రూ ఖర్చు చేసి నీటిని వినియోగించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఈ బరాలకు వ్యతిరేకంగా ఆనాడు బషీర్బాగ్ పోరాటంలో అమరులైనటువంటి వారి స్ఫూర్తితో ప్రజా ఉద్యమం చేయాల్సి వస్తుందన్నారు. అనంతరం నల్లమల రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్రావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగించబోమని విద్యుత్ చార్జీలను పెంచబోమని చెప్పి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం విద్యుత్తు చార్జీలను పెంచేందుకు సిద్ధమవుటం దుర్మార్గమైన చర్య అన్నారు. సహజవాయువులైన గ్యాస్ ప్రభుత్వ ఆధీనంలో ఉంటే గ్యాస్ సిలిండర్ రేటు తగ్గించే అవకాశం ఉందన్నారు.కాబట్టి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటం ముందు ఆలోచిస్తుందని దీన్ని తీవ్ర స్థాయిలో తిప్పుకొట్టే విధంగా ఉద్యమాలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి వైసీపీలు కలసి అదాని అంబానీలకు కట్టబెట్టారని దేశవ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లోనే ఈ స్మార్ట్ మీటర్లు బిగింపు కార్యక్రమం చేపట్టారని దుర్మార్గమైన చర్య అన్నారు. 14 సంవత్సరాల అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రద్దు చేయకుండా అదే పంతాలో నడవాలనికోవటం మంచి పద్ధతి కాదన్నారు.వ్యవసాయ రంగంలో ఉచిత విద్యుత్తు ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్తు రాబోయే కాలంలో ఉండబోతున్నారు.కేంద్ర పార్టీ కేంద్ర బిజెపి నిర్ణయాలు ఉక్కుపాదంతో అణచి వేయాలన్నారు.విద్యుత్తు బిల్లుల సంస్కరణలను ఉక్కు పాదంతో అణచివేసే విధంగా వ్యతిరేకించాలన్నారు.ఇందులో భాగంగా వామపక్షాలు చేసే ఎలాంటి ఉద్యమాలకైనా తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో విద్యుత్ ను ప్రభుత్వరంగంలోనే ఉత్పత్తి చేసుకునేందుకు వనరులున్నాయని అన్నారు. ప్రజలంతా కలిసి పోరాడినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంఘటిత ఉద్యమాలను నిర్మించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ, నవతరం జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం, వికేసి పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వంజా ముత్తయ్య, డి.వై.ఎఫ్ ఐ పల్నాడు జిల్లా నాయకులు ఎస్కే సుభాని,సాతులూరి బాబు,టి.ప్రతా రెడ్డి,వేంకటేశ్వర రెడ్డి,పి.భారతి తదితరులు పాల్గొన్నారు.

# వేద స్కూల్లో మాతృభాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవాలు





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 29**

స్థానిక వేద స్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవం మరియు మాతృభాషా దినోత్సవములు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా వందేమాతరంతో సభ ప్రారంభించి" మా తెలుగు తల్లికి మల్లెపూదండ" అనే దేశభక్తి గేయంతో శతక పద్యాల ఆలాపనతో, ఉపన్యాసాలతో మనోహరంగా సభా కార్యక్రమం జరిగింది. అలాగే జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా క్రీడాజ్యోతిని వెలిగించి విద్యార్థులలో క్రీడల ఉత్సాహాన్ని కలిగించారు. తదుపరి విద్యార్థులకు వివిధ రకాల ఆటలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీగిరి పెర్సీ స్వరూప , హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జీవిత విశేషాలను గుర్తుకు చేస్తూ వారి పట్టుదల ఆత్మవిశ్వాసమే హాకీలో విశ్వవిజేతగా నిలిచినందున హాకి జాతీయ క్రీడగా గుర్తించబడినది అని తెలియజేశారు. అలాగే అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్యదీప్తి విద్యార్థులందరి మాతృభాష జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ పనిలోనైనా నైపుణ్యం సాధించాలంటే అది మాతృభాషలోనే సాధ్యమవుతుంది. ఇంట గెలిచి రచ్చ గెలవాలని సామెత మనకందరికీ తెలుసు. మాతృభాష తల్లిపాల వంటిది, పరభాష దాదిపాల వంటిది. వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పుట్టినరోజున మాతృభాష దినోత్సవంగా జరుపుకుంటారు. మాతృభాష ఇతర భాషలతో అన్వయం చేసుకొని వాటిని అవగాహన చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఒక వారిదిగా ఉపయోగించుకుంటే అత్యున్నతులుగా ఎదగగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్, తెలుగు హెచ్.ఓ డి వి. పార్థసారధి , పాఠశాల ఇన్చార్జ్ టీనా, వ్యాయామ ఉపాధ్యాయులు పి. మనోహర్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# దత్త సాయి సన్నిధిలో శ్రావణ గురువారం పూజ భక్తులకు అన్నదాన కార్యక్రమం ..



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 29**

స్థానిక సుబ్బయ్య తోటలోని దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేంచేసియున్న శ్రీ దత్త సాయి సన్నిధిలో ఈరోజు శ్రావణమాసం ఆఖరి గురువారం పురస్కరించుకొని బాబాకు ప్రత్యేక పూజలు భక్తులచే జరుపబడ్డాయి. భక్తులు బాబాకు ప్రదర్శనలు చేసి అష్టోత్తర శతనామ సహిత కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం షేక్ మాసాబి జ్ఞాపకార్థం వారి కుమారుడు మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్ ఖాదర్ ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం జరుపబడింది. ట్రస్టు చైర్మన్ డాక్టర్ పూసపాటి బాలాజీ మాట్లాడుతూ దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరు అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తూరు హనుమంతరావు అయినవోలు హనుమంతరావు, షేక్ మస్తాన్ వలీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 29**

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం(ధ్యాన్ చంద్ జయంతి) ను గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సావిత్రి మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం గురించి మరియు గిడుగు వెంకట రామమూర్తి గురించి పిల్లలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకురాలు జ్యోతి ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తెలుగు పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె . విజయబాబు ఎన్ . జయసింహ జి .రమేష్ డాక్టర్ .శ్రీనివాసచార్యులు డాక్టర్ ఓ . నాగరాజు ఎస్ కె . అక్రమ్ మరియు అతిథి అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాలలో ఘనంగా తెలుగు భాష దినోత్సవం

**వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కరస్పాండెంట్ బంధుగుల నారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయులు.**

**తెలుగు భాష ఉట్టిపడే విధంగా సాంప్రదాయ దుస్తులలో హాజరైన విద్యార్థిని విద్యార్థులు -ఆకట్టుకున్న పలు రకాల సాంస్కృతి కార్యక్రమాలు**






**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 29**

కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఆ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంధువుల వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా, ఎస్బిఎన్ఆర్ఎం విద్యాసంస్థల అధినేత బంధుగుల నారాయణరెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ బంధుగుల నారాయణరెడ్డి గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు ఎన్నటికీ మరువరానివని, దేశభాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పిన మహనీయులను విద్యార్థులు అన్నిటికి మరువరాదని అన్నారు. ప్రతి



విద్యార్థి తేనె లొలికే మాతృభాష తెలుగు భాషను ఇష్టంగా నేర్చుకొని తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఇతర భాషలను నేర్చుకోవడం ఎంతో ఉపయోగకరమని, అయితే అందులో తెలుగు భాషను ఇష్టంగా నేర్చుకొని మాతృభాషపై ఉన్న మమకారాన్ని చాటి చెప్పాలని ఆయన కోరారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివి సుబ్బారెడ్డి ,ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి తో పాటు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు గిడుగు రామ్మూర్తి కి ఘన నివాళు లర్పించారు. తెలుగు భాష దినోత్సవ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు తెలుగుతనం ఉట్టిపడే విధంగా సాంప్రదాయ దుస్తులలో వచ్చి పలువుని ఆకర్షించారు .తెలుగు భాష దినోత్సవ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆ సందర్భంగా ఆ పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు తెలుగు పద్యాలు పాడి అలరించారు. విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించే అభినందించారు.

# ప్రజాభిమానం ఉన్న ప్రత్తిపాటి వెంకటకుమారిపై విమర్శలు అర్థరహితం

**మండిపడుతున్న టీడీపీ శ్రేణులు మహిళా నేతలు**

**ఎమ్మెల్యే సమీక్షా సమావేశానికి వచ్చి శుభకాంక్షలు తెలిపిన పోలీసులు**

**ఫోటోను వక్రకరించి రోత రాతలు**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 29**

ప్రజాదరణ ఉన్న నాయకులపై బురదజల్లె కార్యక్రమం కొనసాగుతునే ఉంటుంది. పాలనలో, పాలన పరమైన వ్యవహారాల్లో జోక్యం చేసుకొని వ్యక్తులపై సైతం వ్యక్తిగత నిందారోపణలకు పాల్పడటం గమనార్హం. చిలకలూరిపేట నియోజకవర్గంలో టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ, తలలో నాలుకగా ఉండే మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకట కుమారిని కొంతమంది టార్గెట్ చేశారు. ప్రతి ఎన్నికల్లోనూ ప్రత్తిపాటి పుల్లారావు విజయంలో ఆమె కీలక పాత్ర పోషించే ఆమె బయటకు రాకుండా చేయాలన్నది కొంతమంది ప్లాన్. ఇందుకు తగ్గట్లుగా వారు పావులు కదుపుతుంటారు. ఇందుకు మాత్రం అవకాశం లభించినా వారికి అనుకూలంగా మల్చుకుంటుంటారు. ఇప్పుడు ఇదే జరిగింది.

**ఎమ్మెల్యే సమీక్షా సమావేశానికి వచ్చి శుభకాంక్షలు తెలిపిన పోలీసులు..**

చిలకలూరిపేట నియోజకవర్గంలో టీడీపీలో క్రియాశీలకంగా ఉన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకటకుమారి జన్మదినం అత్యంత వైభవంగా మంగళవారం నిర్వహించారు. పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మహిళలు విశేష సంఖ్యలో హాజరై ఆమె జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇంతవరకు బాగానే ఉంది. ఇదే క్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నియోజకవర్గంలోని శాంతిభద్రతలపై సమీక్షా సమావేశానికి పోలీసు అధికారులు హాజరయ్యారు. ఎమ్మెల్యే ఇంటి బయట పార్టీ కార్యకర్తల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించుకుంటున్న ప్రత్తిపాటి వెంకటకుమారిని పోలీసు అధికారులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపే క్రమంలో కార్యకర్తలు పక్కకు జరిగారు. దీన్నే ఫోటో తీసారు. ఇంకేముంది...ఏదో ఉపద్రవం ముంచుకొచ్చిందని ఇదే ఫోటో పెట్టి రోతరాతలు రాసారు. మహిళ అని కూడా చూడకుండా అమె రాజ్యాంగేతర శక్తిగా మారినట్లు అభివర్ణించారు. గతంలో మంత్రిగా ప్రత్తిపాటి పుల్లారావు వ్యవహరించిన సమయంలోనూ పార్టీ నాయకుల సమస్యలను పట్టించుకున్న ప్రత్తిపాటి వెంకటకుమారి పాలనలో ఏనాడు జోక్యం చేసుకోలేదన్నది వాస్తవం. ఎంతో మంది అమెను కలసి పాలన పరమైన సమస్యలు చెప్పినా వాటిలో కలగజేసుకోవటానికి అంగీకరించకుండా సున్నితంగా తిరస్కరించేవారు. గ్రామాల అభివృద్ధి తదితర సమస్యలను మాత్రం ప్రత్తిపాటి దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చేవారు. ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరిస్తున్నారన్నది వాస్తవం. ప్రజల్లో ఉండి., ప్రజలతో మమేకమైన ప్రత్తిపాటి వెంకటకుమారి వ్యక్తిత్వంపై ఏ మరక అంటదు. సూర్యుడిపై ఉమ్ము వేస్తే ఏం జరుగుతుందో ప్రజాభిమానం ఉన్న మహిళానేతపై ఆరోపణలు చేస్తే అదే తీరు జరుగుతుందని టీడీపీ మహిళా కౌన్సిలర్లు. టిడిపి మున్సిపల్ ఫ్లోర్ గంగా శ్రీనివాసరావు టిడిపి నాయకులు షేక్ అజారుద్దీన్ టీడీపి కార్యకర్తలు మండి పడుతున్నారు.

# తెలుగు భాష తల్లి పాల లాంటిది

## -ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య




**చీరాల, ఆగస్టు29,పెన్ పవర్**

తెలుగు భాష తల్లి పాల లాంటి దని, పరాయి భాష పోత పాల లాంటిదని, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య (ఎం.ఎం.కొండయ్య)అన్నారు. చీరాల ఎన్.ఆర్ అండ్ పీ.ఎం. హైస్కూల్ వాకర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో,రోటరీ సామా జిక భవనం నందు, తెలుగు భా షా దినోత్సవం సందర్భంగా, వి శ్రాంత తెలుగు ఉపాధ్యాయు లు కాటాబత్తుని కోటేశ్వరరావు ని, చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య చేతులమీదుగా, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడు తూ, తెలుగు భాషోద్యమ నా యకుడు, రచయిత, పండితు డు, సంఘ సంస్కర్త, హేతువా ది, గ్రాంథిక భాష నుండి, ఇంట్లో మాట్లాడుకొనే వాడుక భాషలో, పాఠ్యాంశాలు ప్రవేశ పెట్టించిన మహనీయుడు, రావ్ బహదూ ర్ బిరుదాంకితులు గిడుగు వెం కట రామమూర్తి పంతులు అ న్నారు. శ్రీకాకుళం ఉత్తరాన, 20 కి.మీ. దూరంలో వున్న పర్వతా లపేట నందు,1863 ఆగస్టు 29 న,ఆ మహనీయుడు జన్మించిన రోజుని పురస్కరించుకొని,తెలు గు భాషా దినోత్సవం జరుపుకో వటం చాలా సంతోషంగా ఉంద న్నారు. తదుపరి వాకర్స్ అసో సియేషన్ ఆధ్వర్యంలో, వలి వేటి మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో, అన్న క్యాంటీన్ నిర్వహణకు చేయూత గా, ఒక లక్షా యాభై వేల రూపాయల చెక్కులను, ఎమ్మెల్యే కొండయ్య కి అంద జేశారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెం ట్ పోలుదాసు రామకృష్ణ, సెక్రె టరీ చారుగుళ్ళ గురుప్రసాద్, గొడవర్తి సుధాకరరావు, అమ ర్నాథ్, శీరాం రమేష్, నారాయ ణ మూర్తి, సుభాషిణి, డా.బా బూరావు, పచ్చిపులుసు వెంక టస్వామి, సూరే సౌభాగ్యలక్ష్మి, స్వామి, డి.వి. సురేష్ , వాకింగ్ సభ్యులు, తెలుగుదేశం, జనసే న, బిజెపి నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ నెల సామాజిక

# పెన్షన్లు ఆగస్టు 31నే పంపిణీ

**ఎంపీడీవో బి సురేష్**



**పెన్ పవర్ పామూరు, ఆగస్ట్ 29**

సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి సురేష్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బి సురేష్ వార్త విలేఖరి తో మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తేదీన పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఈనెల 31వ తేదీనే (శనివారం) పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడం, ఉద్యోగులకు సెలవు దినం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఏ కారణం చేతనైనా 31వ తేదీన పెన్షన్లు అందకపోతే సెప్టెంబర్ 2వ తేదీన (సోమవారం) అధికారులు పెన్షన్లు అందజేస్తారని ఆయన తెలిపారు. మండలంలో ఆగస్టు 2024 మాసమునకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ 8170 కు రూ 3,49,78,0000/- లు విడుదలైనవి సదరు మొత్తం గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా ఈ నెల 31వ తేదీన ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేస్తారు. కావున పెన్షన్ లబ్ధిదారులందరూ 31వ తేదీ గ్రామాలలో ఇంటి వద్ద ఉండి పెన్షన్ తీసుకోవాలని పెన్షన్ లబ్ధిదారులను ఎంపీడీవో బి సురేష్ కోరారు.

# 25వ రోజుకు చేరిన శ్రావణ మాస పూజలు

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 29**

శ్రావణమాస పర్వదినా ల సందర్భంగా 25వ రోజు అయిన గురువారం పారాయణ కార్యక్రమం కోట యుగంధర్ ధర్మపత్ని హారిక దంపతుల గృహములో భక్తిశ్రద్ధలతో జరిగిందని శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భౌతిక ప్రపంచంలో మానవుడు ఆశా పాశాలకు లోను అవుతారని,మూలము కోరికలు,ఆకోరికల వలన భవబంధాలలో చిక్కుకొని పోతాడన్నారు. కంచి కామాక్షమ్మ వారి హస్తములలో ఒక చేతిలో పాశం మరొక చేతిలో అంకుశము అలాగే చెరుకు గడ మరియు కమలం కలిగి ఉంటుందన్నారు. కామాక్షి అమ్మని ఆశ్రయించిన వారికి అమ్మవారు ఆశా పాశము నుండి విముక్తి కలిగింప చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బూర్లె ధనలక్ష్మి, మద్దుల నళిని, సూర్యప్రభ, తూనుగుంట్ల కన్యాకుమారి,శ్రీవాణి, సునీత, కోట లలిత,మాటూరు గృహలక్ష్మి,స్వరూప, హేమలత,దరిశి శశికళ,కోట ఆదిలక్ష్మి కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## తైక్వాండో పోటీలలో ఖేలో ఇండియాకు ఎంపికైన ఆక్స్ ఫర్డ్ విద్యార్థిని



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 29**

కందుకూరు లో జరిగిన జిల్లాస్థాయి తైక్వాండో పోటీలలో కందుకూరు ఆక్స్ ఫర్డ్ కాలెజి విద్యార్థులైన భాస్కర రెడ్డి, భవ్యశ్రీ లు బంగారు పతకాలు సాధించి ఈ నెల 31,సెప్టెంబర్ 1వ తేదీలలో తిరుపతి లో జరుగబోయే ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి పోటీలకు భవ్య శ్రీ ఎంపికైందని జిల్లా తైక్వాండో కార్యదర్శి మాస్టర్ అబ్దుల్ సలాం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కర రావు, బి.నరేంద్ర బాబు లు ప్రత్యేకంగా అభినందించారు.

## కార్పొరేట్ ఉద్యోగాల కల్పనా కేంద్రం ప్రకాశం కాలేజీ

### డాక్టర్ విజయ శ్రీనివాస్



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు29:**

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఉద్యోగాల కల్పనలో మరోసారి బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచిందని టెక్నికల్ డైరెక్టరు, తాజా మాజీ హెచ్.సి.ఎల్ టెక్నికల్ మేనేజరు డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ వెల్లడించారు. బుధ గురువారాల్లో కాలేజీలో ఆల్ సెక్ (బెంగళూరు), పి ఎన్ కే కనస్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 77 మందికి ఉద్యోగ పత్రాలు దక్కాయన్నారు. ఆల్ సెక్ కు ఎంపికైన 67 మందికి వార్షిక వేతనం 2.2 లక్షలని ఆయన తెలిపారు. పిఎన్ కె కనస్ట్రక్షన్స్ కు ఎంపికైన పదిమందికి 1.8 లక్షల వార్షిక వేతనంతో పాటు వసతి, భోజన సదుపాయం కల్పిస్తారన్నారు. ప్రస్తుతం ఫైనలియర్ లో తొలి సెమిస్టర్ లో ఉన్న విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యోగాలు పొందడం విద్యార్థుల సమర్థత, యాజమాన్య, అధ్యాపకుల కృషికి దర్పణమని కరస్పాండెంట్ రామయ్య అభివర్ణించారు. రెండు కంపెనీలలో సివిల్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం హర్షదాయకమని ప్లేస్ విభాగ%ళి% ప్రతినిధులు పేర్కొన్నారు.

## పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు



**పొన్నూరు పెన్ పవర్ ఆగస్టు 29**


పొన్నూరు మున్సిపల్ కమిషనర్ గా రమేష్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై పొన్నూరు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన కమిషనర్ నయీమ్ అహ్మద్ మున్సిపల్ ప్రధాన కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. రమేష్ బాబు మాట్లాడుతూ పట్టణంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## కాటూరి తనయుడుగా జన్మించడం నా అదృష్టం

### మాజీ సర్పంచ్ వెంకటనారాయణ ప్రతాప్

**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 29**

కాటూరి నారాయణ స్వామికి తనయుడిగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతం అని మాజీ సర్పంచ్, తెలుగుదేశం నాయకులు కాటూరి వెంకటనారాయణ ప్రతాప్ అన్నారు దివంగత మాజీ మంత్రి కాటూరి నారాయణస్వామి 14వ వర్ధంతి సందర్భంగా గురువారం నాడు పొదిలిలోని చిన్న బస్టాండ్ సెంటర్, కాటూరి వారి పాలెం గ్రామంలో గల కాటూరి నారాయణ స్వామి విగ్రహాలకు నారాయణ ప్రతాప్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నారాయణ ప్రతాప్ మాట్లాడుతూ ప్రజాసేవ చేయడమే తన జీవిత కర్తవ్యం గా భావించిన తన తండ్రి లాంటి వారు రాజకీయాల్లో అరుదుగా ఉంటారని చెప్పారు అటువంటి మహనీయులను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు కాటూరి కుటుంబంలో పుట్టినందుకు తనకు ఎంతో గర్వకారణమని నారాయణ ప్రతాప్ చెప్పారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎస్ సులేమాన్, షేక్ బుడ్డు జిలాని తోపాటు పలువురు పాల్గొన్నారు.



# ఇస్మాయిల్ సేవా మార్గం -యువతకు ఆదర్శం

### ప్రభుత్వ వైద్యశాలలో దాదాపు వందమంది రక్తధానం -ముస్లీం యూత్ సొసైటిని అభినందించిన పలువురు

**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగస్టు 29**

ముస్లీం యూత్ సొసైటిని స్థాపించి యవతను సేవా మార్గం వైపు పయనింపేలా చేస్తు ,అనేక రకాల సేవాకార్యక్రమాలు చేపట్టడమే కాకుండా అత్యంతంగా అత్యవసర వేళలో వందలాధిమందికి రక్తధానంతో ప్రాణాపాయం నుండి కాపాడిన షేక్ ఇస్మాయిల్ నేటి యువతరానికి ఆదర్శం అని పలువురు నాయకులు,అధికారులు కొనియాడారు. గురువారం ముస్లీం యూత్ సోసైటి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో మెగా రక్తధాన శిభిరాన్ని ఆ సంస్థ అధ్యక్షులు ఇస్మాయిల్ ఏర్పాటుచేసారు. ఈ శిభిరాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రక్తధానం అనేది మహత్తర పవిత్రమైన కార్యక్రమని,ఒకరికి రక్తం అందించడం అంటే అతనికి మరల ప్రాణం అందించడమేనని, అటువంటిది ముస్లిం యూత్ సొసైటి స్థాపించినప్పటి నుండి వందలమందితొ రక్తధానం చేయించడం అభినందనీయమని అన్నారు. షేక్ ఇస్మాయిల్ తమసంస్థ ద్వారా అందించిన అన్ని రకాల సేవలతొ యువకులు కూడా సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావడం సమాజ అభివృద్ధిలో పాలు పంచుకోవడం మంచి వాతవరణమని అన్నారు. ముస్లీం యూత్ సొసైటి సంస్థ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ సేవలు గుర్తించి ఇప్పటికే ఆంధ్ర,తెలంగాణా రాష్ట్రాలలోని అనేక గుర్తింపు పొందిన సంఘుసంస్కర్తలు,సంస్థలు ప్రశంశా పత్రాలతొ అభినందించడమే



కాకుండా,గౌరప్రదమైన డాక్టరేట్ ను అందించడం అభివర్ణించలేనిదని అన్నారు. ప్రముఖ వైద్యులు యం,శ్రీనివాసరావు మాట్లాడుతు వివిధ సమస్యలపై వైద్యశాలకు వచ్చే రోగులకు ఆదుకొవడమే కాకుండా ,రోగుల సౌకర్యార్ధం వైద్యశాలకు అనేక రకాలుగా సహకారం అందించడం ముస్లీం యూత్ సొసైటి సేవా దృక్పధానికి నిదర్శనమని అన్నారు. సంస్థ ఆవిర్భావ దినోత్సవం రోజే సంస్థ అధ్యక్షులు ఇస్మాయిల్ జన్మధినం కావడంతొ పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



పట్టణానికి చెందిన దాదాపు వంద మంది యువకులు రక్తధానం చేసి సేవా కార్యక్రమంలో పాలు పంచుకున్నారు,రక్తధానం చేసిన వారికి ప్రశంసాపత్రాలు,మోమోంటోలను అందజేసారు,కార్యక్రమంలో యస్సై పి,చౌడయ్య,ముస్లిం మతపెద్దలు సయ్యద్ హిదయతుల్లా,నాయకులు మంత్రునాయక్ ,కంచర్లసత్యానారయణగౌడ్ ,శనగా నారయణ రెడ్డి,వేగినాటిశ్రీనివాస్ ,తోటా మహేష్ నాయుడు,సభ్యులు చోటు,ముక్తియార్ ,అల్లమాలిక్ తదితరులు పాల్గోన్నారు.

# వర్ల దేవదాసుకు ఘన సన్మానం



**కందుకూరు పెన్ పవర్ ఆగస్టు 29**

ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలనే లక్ష్యంతో గత 30 సంవత్సరాలుగా పోరాటం చేసి వర్గీకరణ సాధించిన వర్గీకరణ విజయసారధి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమంలో పనిచేస్తున్న ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ప్రస్తుత మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వర్ల దేవదాసు మాదిగ కి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ కాంతారావు మాదిగ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పందలపాడు ఉప సర్పంచ్ వర్ల నరేష్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు జాషువాయువజన సంఘం గౌరవసలహాదారులు కోటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ వర్ల దేవదాసు మాదిగ చిన్న వయసులోనే ఉద్యమంలో చేరి 27 సంవత్సరాలు గా మంద కృష్ణమాదిగ నాయకత్వములో మాదిగల చిరకాల వాంఛ అయిన వర్గీకరణ సాధించడంలో పనిచేసి కీలక భూమిక పోషించారు అన్నారు. మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు 6సార్లు పాదయాత్ర రెండు సార్లు సైకిల్ యాత్ర ఒకసారి మోటార్ సైకిల్ యాత్ర చేసి మందకృష్ణ మాదిగ మన్నలను పొందాడని, మా పందలపాడు గ్రామానికి మంచి పేరు తెచ్చారని అన్నారు .మేము కష్ట కాలంలో ఉన్నప్పుడు ఎమ్మార్పీఎస్ జాతీయ ,రాష్ట్ర నాయకత్వాన్ని పందలపాడు గ్రామంలో ఉంచడమే కాకుండా స్వయంగా మందకృష్ణ మాదిగ పందలపాడు గ్రామానికి వచ్చి జాషువా కాలనీ యువకులకు పెద్దలకు భరోసా ఇచ్చారని అలాంటి మంద కృష్ణమాదిగ మేలును మేము ఎప్పటికీ మరచిపోలేమన్నారు. కాంతారావు మాదిగ గత నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్నారని ఇంకా మంద కృష్ణమాదిగ నాయకత్వములో బలంగా పని చేయాలన్నారు. భవిష్యత్ లోనూ పందలపాడు గ్రామం ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని మొదటి వరుసలో వుండే విధంగా సహకరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు వర్ల దేవదాసు మాదిగ కాంతారావు మాదిగలు మాట్లాడుతూ మేము ఈ స్థాయికి ఎదగడానికి ఇంత మంచి పేరు తేవడానికి కారణమైన మందకృష్ణ మాదిగ ఉద్యమంలో పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించిన జాషువా కాలనీ పెద్దలకు యువకులకు తల్లులకు అందరికీ కూడా పేరుపేరునా మందకృష్ణ మాదిగ పక్షాన ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తూ మీరిచ్చిన సహకారంతో భవిష్యత్తులో మరింతగా గ్రామానికి మంచి పేరు తెచ్చే విధంగా మంద కృష్ణమాదిగ నాయకత్వంలో పనిచేస్తామని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంగీతరావు ,స్వరూప్ , సీమోను ,రాజేష్ , హనోక్, శాంసన్ , భాస్కర్, ఆరోన్ ,యెషయా, నాగేష్, నవీన్ , అనీల్ సుమంత్,బద్రి, సామ్యేలు,సూర్య మాదిగలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి రూరల్ సీఐ తిమ్మయ్యని మర్యాదపూర్వకంగా కలసిన తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు





**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగష్ట 29**

శ్రీకాళహస్తి నియోజకవర్గ రూరల్ పోలీస్ స్టేషన్ కు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనం గా బాధ్యతలు చేపట్టిన తిమ్మయ్య ని రూరల్ పోలీస్ స్టేషన్ నందు దుశ్శాలువా, పుష్పగుచ్ఛం, ముక్కంటి ప్రసాదాలను అందజేసి సన్మానించిన గాలి మురళి నాయుడు. అనంతరం సీఐ మండల సమస్యలపై ఆరా తీశారు. మురళీ నాయుడు స్పందిస్తూ గత ప్రభుత్వంలో దేశం నాయకులపై, కార్యకర్తల పైన అక్రమ కేసులు నమోదు చేయడం, ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియా, భూకబ్జాలు చేయడం పై దేశం నాయకులు ప్రశ్నిస్తే వారిపై దాడులు చేయడం, ప్రభుత్వ అధికారులను భయపెట్టడం జరిగింది. కూటమి ప్రభుత్వ%ళి% అధికారంలోకి వచ్చిన తర్వాత కక్ష పూరిత ధోరణి అవలంభించకుండా శాంతభద్రతలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చోడవరం చంద్రారెడ్డి, పకీర్ రెడ్డి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వేదాం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి కాటూరి

## తెలుగుదేశం యువ నేత కందుల విగ్నేష్ రెడ్డి





**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 29**

మహోన్నత వ్యక్తి కాటూరి నారాయణస్వామిగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు, తెలుగుదేశం యువ నేత కందుల విగ్నేష్ రెడ్డి అభివర్ణించారు. దివంగత మాజీ మంత్రి కాటూరి నారాయణస్వామి 14వ వర్ధంతి వేడుకలు గురువారం నాడు పొదిలి, కాటూరి వారి పాలెం గ్రామంలో ఘనంగా జరిగాయి ఆయా వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కందుల విగ్నేష్ రెడ్డి పొదిలి పట్టణంలోని చిన్న బస్టాండ్ సెంటర్ మరియు కాటూరి వారి పాలెం గ్రామంలో గల కాటూరి నారాయణ స్వామి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా విగ్నేష్ రెడ్డి మాట్లాడుతూ నిడారంబరంగా, ఎటువంటి హంగులు ఆర్భాటాల ప్రసక్తి లేకుండా, రాజకీయాలకే వన్నెతెచ్చిన మహనీయుడు నారాయణస్వామిగా చెప్పారు అటువంటి మహనీయుల ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని విజ్ఞేశ్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాకినేని అమర సింహం తో పాటు కాటూరి వారి పాలెం గ్రామానికి చెందిన పలువురు యువకులు, స్థానిక తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

### -ఏ డి ఏ అక్తర్ హుస్సేన్





**భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు 29**

మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను పాటించాలని జిల్లా వనరుల కేంద్రం బాపట్ల ఏ డి ఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్ రైతులకు సూచించారు. గురువారం భట్టిప్రోలు శివారు అద్దెపల్లి లో ఆత్మ గుంటూరు వారి సౌజన్యంతో రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి భట్టిప్రోలు మండల వ్యవసాయ శాఖ అధికారి జి మీరయ్య అధ్యక్ష వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ డి ఏ హుస్సేన్ మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యం, నత్రజని భాస్వరం పొటాష్ ఎ రువులతోపాటు సూక్ష్మ పోషకాలైన జింకు అవసరాన్నిరైతులకు ఆయన వివరించారు. వరి పైరును ఆశించే చీడపీడల నివారణకు పలు సూచనలు చేశారు. భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడాలని ఆయన తెలిపారు. సాధ్యమైనంత మేర నత్రజని మోతాదు తగ్గించాలని ఆయన రైతులకు తెలిపారు. అధ్యక్షత వహించిన ఏవో మీరయ్య మాట్లాడుతూ ప్రతి రైతు తప్పకుండా ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం సిబ్బంది జి పాండురంగారావు రైతులకు ఘనజీవామృతం,ద్రవ జీవామృతం వలన కలిగే లాభాలను, తయారు చేసే విధానము రైతులకు వివరించారు. భూసారాన్ని మరియు భూమి యొక్క ఆరోగ్యాన్ని రక్షించాలంటే,ప్రకృతి వ్యవసాయ ఒక్కటే మార్గమని రంగారావు తెలిపారు. డెమో ద్వారా ఘనజీవామృతం, నీమాస్త్రం తయారు చేసి రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్లటూరులో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 29:**

తెలుగు భాష దినోత్సవ,జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె అరుణ కుమారి తెలిపారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమాన్ని గురించి ఆమె మాట్లాడుతూ ఆటల పోటీలు,వ్యాసరచన , పద్యాల పోటీలు, పాటల పోటీలు,రామాయణం, క్విజ్ పోటీలు, డ్రాయింగ్ పోటీలు సామెతలు, విద్యార్థులకు నిర్వహించి అనంతరం బహుమతుల అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలన్నీ తెలుగు ఉపాధ్యాయులు పీ శైలజ, వెంకటస్వామి,వ్యాయామ ఉపాధ్యాయుడు వాకా హరి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం మురళీ మోహన్, రెడ్డి సుధాకర్,ఎస్టేట్ బాబు,వి శ్రీనివాస్ రావు,కె శివరామ కృష్ణ, కె వి రామారావు తదితరులుపాల్గొన్నారు. రామాయణం క్విజ్ లో ప్రథమ స్థానం సాధించిన జి వర్షిని,జి పల్లవి,మణికంఠ లకు బహుమతులు అందించారు.

# వ్యవహారిక భాషా తెలుగు పితామహుడు గిడుగు రామ్మూర్తికి ఘన నివాళి

అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం

ఆ పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని కొత్తపల్లి సుజాత ఆధ్వర్యంలో వ్యాసరచన వకృత పోటీలు

తెలుగు భాష గొప్పదనాన్ని వివరించిన ఎంఈఓ రెండు బొర్ర వెంకటరత్నం, పూర్వ విద్యార్థి రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు గురు స్వామి, తెలుగు ఉపాధ్యాయిని సుజాత









**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 29**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో గురువారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఆ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయిని కొత్తపల్లి సుజాత విద్యార్థులకు వ్యాసరచన వకృత పోటీలు నిర్వహించారు. తెలుగు భాష దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి అధ్యక్షత వహించగా, కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం ,ఆ పాఠశాల పూర్వ విద్యార్థి ,తెలుగు ఉపాధ్యాయుడు ,కవి మునగనూరి రామకృష్ణ ఆ పాఠశాల యాజమాన్యం కమిటీ అధ్యక్షులు స్వర్ణ ప్రవీణ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం మాట్లాడుతూ తెలుగును వ్యవహారిక భాషగా అభివృద్ధి చేసి తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి ఎనలేని సేవలు చేశారని ఆయన జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవడం హర్షనీయమని అభినందనీయమని అంటూ గిడుగు రామ్మూర్తికి ఘన నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయులు గురు స్వామి మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని, తెలుగు భాష కన్నతల్లి లాంటిదని ,ఇతర భాషలు మారుతల్లి లాంటివని అంటూ ప్రతి ఒక్కరూ తేనెలొలికే తెలుగును ఇష్టంగా నేర్చుకోవాలని అన్నారు. ఆ పాఠశాల పూర్వ విద్యార్థి మునగనూరి రామకృష్ణ మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అనే నానుడి ని ప్రతి ఒక్కరు సార్ధకం చేయాలని కోరారు. గిడుగు రామ్మూర్తి తెలుగు భాష వ్యవహారిక పితామహుడే కాక, రచయితగా ,కవిగా, సంఘసంస్కర్తగా పేరు ప్రఖ్యాతులు గడిచారని గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాష దినోత్సవం గా జరుపుకోవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఆ సందర్భంగా ఆయన కమ్మని తెలుగు పద్యాలు రాగయుక్తంగా పాడి అలరింప చేశారు. తెలుగు ఉపాధ్యాయిని కొత్తపల్లి సుజాత మాట్లాడుతూ 1913 సంవత్సరంలో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం గిడుగు రామ్మూర్తి కి రావు బహదూర్ బిరుదును ప్రధానం చేసి సత్కరించిందని అంటూ ,ఆంగ్లేలతో బిరుదు పొందడం గిడుగు రామ్మూర్తి గొప్పతనం అని పేర్కొన్నారు. అనంతరం వ్యాస రచన వకృత పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ 2 వెంకటరత్నం, పూర్వ విద్యార్థి తెలుగు పండిట్ రామకృష్ణ, తెలుగు ఉపాధ్యాయిని సుజాత తదితరులను ఘనంగా సన్మానించారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడ్లూరు హైస్కూలులో జాతీయ క్రీడా, మాతృభాషా దినోత్సవం నిర్వహణ



**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 29**

మండల కేంద్రమైన గుడ్లూరులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మాతృభాషా దినోత్సవం అనగా గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి మరియు జాతీయ క్రీడా దినోత్సవం అనగా ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్.సులోచన ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసి జయంతి కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ సంధర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులుకు, ధ్యాన్ చంద్ ల చిత్రపటాలను పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. విద్యార్థులకు వారి గురించి వివరించారు. ఈ సంధర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సులోచన మాట్లాడుతూ ప్రతీయేటా హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతి రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.1905 ఆగస్టు 29న ధ్యాన్‌చంద్ జన్మించారన్నారు. మెరుపువేగంతో గోల్స్ చేయగల మాంత్రికుడిగా ఆయన క్రీడా చరిత్రలో సుస్థిరస్థానం సాధించారన్నారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంచారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు మురళి, ఆదిలక్ష్మి వ్యాయామ ఉపాధ్యాయులు మాల్యాద్రి పాల్గొని విలువైన సమాచారాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన వీరం రెడ్డి ఉషారాణి మృతి

గోపాని పల్లెలో విషాదం.

గిద్దలూరు అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందిన ఉషారాణి

ఉషారాణి మృతి పట్ల పలువురు సంతాపం.

శోకసముద్రంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు.





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 29**

ఏడాది మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో గిద్దలూరు నియోజకవర్గంలో నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన కొమరోలు మండలం గోపానిపల్లె గ్రామానికి చెందిన వీరం రెడ్డి ఉషారాణి( 53) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం కన్నుమూశారు. ఉషారాణి భర్త నరసింహారెడ్డి పోలీస్ శాఖలో ఎస్సైగా పనిచేస్తూ పదవి విరమణ చేశారు. ఉషారాణి ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీలో చురుకైన క్రియాశీలక సభ్యురాలిగా కొనసాగారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడినప్పటి నుంచి ఆమె ఆ పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి, సమాజ సేవకు కృషి చేస్తూ వచ్చారు .అయితే ప్రజాప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా ,గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలనే ఆశయం సంకల్పంతో ఉషారాణి ఈ ఏడాది మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో గిద్దలూరు నియోజక వర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి మెరుగైన ఓట్లు సాధించి ప్రత్యర్థులు గట్టి పోటీ ఇచ్చారు. కాగా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఉషారాణి గురువారం తీవ్ర అస్వస్థకు గురై గోపానిపల్లె లోని తమ స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఉషారాణికి భర్త నరసింహారెడ్డి ,ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఉషారాణి మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, బంధుమిత్రులు ,గోపాలపల్లి గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఉషారాణి భౌతికకాయానికి శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లుగా ఉషారాణి కుమారుడు ధర్మేందర్ రెడ్డి తెలిపారు.

# దోర్నాల్లో సినిమా చూద్దాం

దోర్నాల సిని ప్రియులకు తీరనున్న వినోద కాల క్షేమం

శ్రీశైలం భ్రమరాంబ నూతన సినిమా మిని థియేటర్ ప్రారంభోత్సవం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి వైపాలెం ఇంచార్జ్ గూడూరు ఎరి క్షన్ బాబు ప్రారంభించారు.









**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 29**

మండల కేంద్రంలోని శ్రీశైలం వెళ్లే రహదారిలో నూతన సినిమా థియేటర్ యాజమాన్యం వెచ్చ హరి గోపాల్, మేడికొండ కనకయ్య చౌదరి నిర్మించారు, శ్రీశైలం భ్రమరాంబ థియేటర్ మిని థియేటర్ గురువారం ప్రారంభోత్సవానికి విశిష్ట అతిథులుగా విచ్చేసిన మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు, కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు, శ్రీశైలం భ్రమరాంబ థియేటర్ యాజమాన్యం వెచ్చ హరి గోపాల్, మేడికొండ కనకయ్య చౌదరి, నాగేల్ల రమేష్, వెచ్చమనిశ్వర్లు శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కి, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరు ఏరిక్షన్ బాబును పూలమాలలతో శాలువాలతో, పుష్ప గుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు, అనంతరం పురోహితుల వేదమంత్రాలతో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, గూడూరు ఎరిక్షన్ బాబు లాంఛనంగా రిబ్బన్ కత్తిరించి శ్రీశైల భ్రమరాంబ థియేటర్ ను ప్రారంభించారు, అనంతరం గూడూరు ఎడిషన్ బాబు ప్రొజెక్టర్ స్విచ్ ఆన్ చేసి సినిమా థియేటర్ను ప్రారంభోత్సవం చేశారు, ఈ సందర్భంగా యాజమాన్యం ప్రారంభోత్సవం సందర్భంగామిస్టర్ బచ్చన్ రవితేజ సినిమాను ఫ్రీ షో నిర్వహించడంతో పట్టణ వాసులు ఆనంద ఉత్సవాలతో వీక్షించారు,శ్రీశైల భ్రమరాంబ థియేటర్ యాజమాన్యం, వెచ్చ హరి గోపాల్, మేడికొండ కనకయ్య చౌదరి, నాగేళ్ల రమేష్,తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జి ఏరువ మల్లికార్జున రెడ్డి, రావి క్రింది సుబ్బరత్నం, షేక్ మాబు, జెడి లక్ష్మయ్య, ఈదర మల్లయ్య, జనసేన పార్టీ మండల అధ్యక్షులు కేతి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ప్రసన్నకుమార్ ను సన్మానించిన టీడీపీ నాయకులు



**పలమనేరు ఆగస్టు 29, (పెన్ పవర్)**

నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాణి మండల తహశీల్దార్ ప్రసన్నకుమార్ ను టీడీపి నాయకులు ఎం.సునీల్ కుమార్ రెడ్డితో పాటు సునీల్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి మరియు సునీల్ రెడ్డి యువసేన యూత్ నాయకులు ఘనంగా సన్మానించారు.నాయకులు మాట్లాడుతూ.. ఆయనను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని, మండలంలోని కొళత్తూరు గ్రామపంచాయితీకి చెందిన మద్దలకుంట, గుండ్లపల్లి గ్రామాల ప్రజల పలు సమస్యలను మండల రెవెన్యూ తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు. అలాగే సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానని తహశీల్దార్ హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 31నే పింఛన్ల పంపిణీ

**పొన్నలూరు పెన్ పవర్ ఆగస్టు 29**




పెన్షన్ పంపిణీ 01.09.2024 న ఆదివారం కాబట్టి 31.08.2024 (శనివారం) మరియు 02.09.2024(సోమవారం) పంపిణీ చేయడం జరుగుతుంది అని ఎంపీడీఓ కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.సెప్టెంబర్ 1న ఆదివారం కావున ఆగష్టు 31నే పింఛన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జరిచేసిందని అన్నారు. కావున మార్పులు గమనించి పొన్నలూరు మండలం లోని అందరూ పెన్షనదారులకు 31.08.2024 మరియు 02.09.2024 తేదీలలో సచివాలయం సిబ్బంది ద్వారా పింఛను పంపిణి జరుగుతుంది అని అన్నారు.

## ఘనంగా గిడుగు రామ్మూర్తి పంతులు 162 వ జయంతి వేడుకలు...




**ఒంగోలు, పెన్ పవర్,ఆగస్టు,29**

గ్రాంధిక భాషా పదబంధాల మధ్య చిక్కుకున్న తెలుగు భాషను ప్రజల భాషగా తీర్చిదిద్దేందుకు పోరాటం చేసిన వాడుకభాష ఉద్యమ పిడుగు గిడుగు రామమూర్తి పంతులు అని ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ప్రభుత్వ గిడుగు విశిష్ట సేవా పురస్కార గ్రహీత పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు.గిడుగు రామమూర్తి పంతులు 162 జయంతి సందర్భంగా గాంధీపార్కు వద్ద ఉన్న తెలుగుతల్లి,పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమయ్య, ఆంధ్రభోజ శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాలకు ప్రకాశంజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి తెలుగుభాషా కీర్తిని కొనియాడారు. బెంగాల్, హిందీ తరువాత అత్యధికంగా మాట్లాడే భాషా తెలుగు



అని,అజరామరమైన తెలుగు భాషను దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్‌కీబాత్‌లో ప్రశంసించటం తెలుగువారికి దక్కిన గౌరవమని పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. మాతృభాషలు అంతరించిపోకుండా చేపట్టాల్సిన చర్యలపై యునెస్కో హెచ్చరించిన నేపథ్యంలో మాతృభాషల పరిరక్షణ ప్రాధాన్యత పెరిగిందని ప్రరసం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి అన్నారు.తల్లిభాష తెలుగును ప్రేమిస్తాం-గౌరవిస్తాం.. అమలుచేస్తాం..అంటూ ప్రతిజ్ఞ చేయించారు.తెలుగుతల్లి, అన్నమయ్య, శ్రీకృష్ణదేవరాయల విగ్రహాలు ఏర్పాటు చేసిన లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావును సత్కరించారు.తెలుగుభాష గొప్పదనాన్ని ప్రతిభవించే గీతాన్ని విశ్వకళాభారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ ఆలపించారు.కార్యక్రమంలో ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్, కనిగిరి సాహితీ సుధ ప్రధాన కార్యదర్శి పాలూరి శివప్రసాద్, సినీ విశ్లేషకులు పొన్నలూరి జానకిరామ్, సంస్కారభారతి జిల్లా ప్రముఖ్ పత్తి రంగమన్నార్,మాంటిస్సోరి స్కూలు కరస్పాండెంట్ శబరినాథ్,ఓరియంటల్ సంస్కృత పాఠశాల గౌరవాధ్యక్షులు కోటి సూర్యనారాయణ, రంగభూమి కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి ధేనువకొండ సుబ్బయ్య, ఆంధ్రపద్య సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి పింగళి పూర్ణచంద్రరావు, ఎర్రన్న సాహిత్య పరిషత్ అధ్యక్షులు మైనంపాటి సాయికుమార్, వ్యాఖ్యాత గుర్రం కృష్ణ, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు చిలకపాటి రంగారావు, సాహితీ వేత్త గంగిశెట్టి నరసింహారావు, పౌర్ణమి గిరి ప్రదక్షణ అధ్యక్షులు రాఘవరెడ్డి, జి.గురవారెడ్డి, రైల్వే నాగేశ్వరరావు, సలార్, గర్నెపూడి వీరాంజనేయ ప్రసాద్, అమిరపు కోదండరామ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.మాంటిస్సోరి స్కూలు విద్యార్థులు పాల్గొని తెలుగుభాష గొప్పదనాన్ని కీర్తించారు.

## పెద్ద దోర్నాల నూతన తహసిల్దారుగా కె.శాంతి బాధ్యతల స్వీకరణ

**పెద్ద దోర్నాల, పెన్ పవర్ ఆగస్టు 29**

పెద్ద దోర్నాల మండల నూతన తహసిల్దారుగా కె.శాంతి గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు. తాసిల్దార్ శాంతి గతంలో పొదిలిలో పనిచేస్తూ బదిలీలలో భాగంగా దోర్నాలకు వచ్చినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలములోని ప్రజలకు రెవిన్యూ శాఖపరమైన విషయాలలో ఇబ్బందులు లేకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి తోడ్పాటు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ కు మండలంలోని వివిధ గ్రామాల నుండి నాయకులు ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# అట్టహాసంగా ఎపియుడబ్ల్యుజే గాజువాక మహాసభ

### గాజువాక శాఖ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం..!

### ఎన్డీఏ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం ముందుంటుంది...!

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు , గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్













**గాజువాక, పెన్ పవర్ ఆగస్టు 29**

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపియూడబ్ల్యూజే ) గాజువాక మహాసభ బుధవారం ఘనంగా జరిగింది. ఎపియుడబ్ల్యుజే విశాఖ జిల్లా కమిటీ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గ శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎపియుడబ్ల్యుజే విశాఖ జిల్లా అధ్యక్షులు కాకి రాము అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం కేరళ రాష్ట్రం వాయినాడ్ లో జల విలయానికి మృతి చెందిన వారికి, అలాగే పశ్చిమ బెంగాల్లో ఒక మేడికోను దారుణంగా హతమార్చిన ఘటనలకు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరంతరం పరిశ్రమిస్తున్న జర్నలిస్టులు కుటుంబ పరంగా అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ సామాజిక స్పృహతో పనిచేస్తారన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా సంఘటితమై సమిష్టి గా సమస్యలు పరిష్కారించుకోవాలన్నారు. పౌరసమాజాన్ని మేల్కొలపటమే పాత్రికేయుల బాధ్యత అని, అటువంటి జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, ఆరోగ్య భీమా, సంక్షేమంపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. జర్నలిస్టుల సంక్షేమంపై తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోనూ ఉంచిందన్నారు. అనంతరం ఎపియుడబ్ల్యుజే సీనియర్ నాయకులు డాక్టర్ ఎమ్.ఆర్.ఎన్ వర్మ మాట్లాడుతూ జర్నలిస్టులు స్థానికంగా వారి భద్రత కోసం విశ్రాంత ప్రభుత్వ అధికారులతో ఎటాక్స్ కమిటీ అనేది ఏర్పాటు చేసుకొని దానిని కలెక్టర్ ముందు ఉంచి అనుమతి పొందాలన్నారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు వీలుగా నేటితరం జర్నలిస్టుల కోసం శిక్షణా తరగతులు నిర్వహించాలని సూచించారు. పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న జర్నలిస్టులు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగుల భద్రత, ఆయా సంస్థల మనుగడపై అవగాహన కలిగి ఉండాలని, అలాగే జర్నలిస్టులు స్థానికంగా అభివృద్ధి కోసం సామాజిక బాధ్యతతో వార్తా కథనాలు రాయాలని అన్నారు. జిల్లాల వారీగా శాఖలుగా ఉన్న జర్నలిస్టులంతా ఐక్యతతో సమిష్టిగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏపియూ డబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పి. ఎస్.ఎస్.వి.ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లు వృత్తి రీత్యా లక్ష్మణరేఖ కు లోబడి పనిచేస్తూ సమాజం లో కీలకంగా వ్యవహరించాలన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్ ప్రసంగిస్తూ ఏపీయూడబ్ల్యూజే లో దిగ్గజ నాయకులు పనిచేశారని, వారిని స్ఫూర్తి గా తీసుకొని ముందుకు వెళ్ళాలన్నారు. ఏపియూడబ్ల్యూజే అనకాపల్లి జిల్లా కార్యదర్శి కోరాడ చంద్ర రావు మాట్లాడుతూ మరో సీనియర్ నాయకులు ఏపి యూడబ్ల్యూజే సభ్యుని గా ఉండడం గౌరవమని చెబుతూ.. యూనియన్ సాధించిన లక్ష్యాలను తెలిపారు. సీనియర్ నాయకులు నర్సింహులు మాట్లాడుతూ జర్నలిజం ప్రామాణికాలు తెలియని వివిధ రంగాల వారు కూడా పత్రికలు పెట్టడం వల్ల ఈ వృత్తిని నమ్ముకుని పనిచేసున్న జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టుల సంక్షేమమే అజెండాగా ఎపియుడబ్ల్యుజె గాజువాక శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా పేరిచర్ల ప్రసాద్ రాజు (ఈనాడు) అధ్యక్షులుగా కొయిలాడ పరశురాం (నేషనల్ న్యూస్ ఎక్స్ప్రెస్) ప్రధాన కార్యదర్శిగా యల్లపు శేషుబాబు(టీవీ 9) కోశాధికారిగా దొడ్డి కృష్ణ(ఎన్ .టీవీ ) ఉపాధ్యక్షులుగా లీలా ప్రసాద్ (సూర్య) సాయి(ఈనాడు)జగదీష్ (వార్త) కార్యనిర్వాహక కార్యదర్శిగా గోవింద్(వి -6) గౌరవ సలహాదారులుగా కృష్ణ (ఆంధ్రజ్యోతి) జగదీష్ (ఈనాడు) సీనియర్ పాత్రికేయులు కృష్ణశ్రీ సహాయ కార్యదర్శులుగా రామచంద్ర రావు, గౌతమ్, రవి కిరణ్, కార్యవర్గ సభ్యులుగా రాజశేఖర్, కుమార్, ప్రకాష్, మూర్తి, దాసు, జాన్ వరబాబు, మనోజ్, చంద్రమోహన్, భాస్కర్, ప్రసాద్, ఫణి కుమార్,గంగాధర్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజే విశాఖ జిల్లా కార్యదర్శి కె రామచంద్రరావు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు కె చంద్రమోహన్, జిల్లా కమిటీ కోశాధికారి కిల్లి ప్రకాశరావు, ఎపియుడబ్ల్యుజే విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు, బండారు అప్పలనాయుడు, ఏపీయూడబ్ల్యూజే సీనియర్ నాయకులు డి,ఎస్,ఎస్,ఎస్,కె హరనాథ్.ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా విశాఖ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వాల్మీకి నాగరాజు,ఎస్ చందు యాదవ్, సామ్నా విశాఖ జిల్లా కార్యదర్శి కృష్ణ కిషోర్, గాజువాక ఏపీయూడబ్ల్యూజే సభ్యులు, జర్నలిస్టులు, కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు, టిడిపి గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్.టి.యు మండల అధ్యక్షునిగా ముర్ల వెంకటరమణ ఎన్నిక



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 29**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ జిపియుపి పాఠశాలలో పి.ఆర్. టి.యు( ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్) నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించటం జరిగింది. పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు యు వి గిరి ఆధ్వర్యంలో జి.దాసు ఎన్నికల పరిశీలకులుగా కె.మత్య లింగం ఎన్నికల అధికారిగా నిర్వహించిన ఎన్నికల్లో పి ఆర్ టి యు మండల నూతన అధ్యక్షునిగా ముర్ల వెంకటరమణ ను ఎన్నుకోవడం జరిగింది. అలాగే ప్రధాన కార్యదర్శిగా కిల్లో వసంత కుమార్, అసోసియేట్ అధ్యక్షునిగా గబులంగి వెంకటరమణ లను కూడా ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామరాజు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 29**

మండలం లోని మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. హాకీ క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యానచ్చంద్ జయంతి సందర్భంగా గురువారం ఈ కార్యక్రమం నిరహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ టి. కృష్ణ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు శరీర దారుద్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మహాలక్ష్మి, పిజికల్ డైరెక్టర్ ఎల్. రమణమ్మ ప్రసంగించగా అధ్యాపకులు శ్రీవిద్య, రాజబాబు, పుష్ప, శ్రీనివాస్, వెంకటరమణ, శేఖర్, భువనేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోలెం అర్జున్ చిత్రపటానికి.. పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 29**

అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం బాటజంగాపాలెం వాస్తవ్యులు కీర్తిశేషులు బోలెం అర్జున్ (లైన్ మన్) దశ దిన కార్యక్రమంలో పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూలడానికి సిద్ధంగా ఉన్న ఎంపీపీ స్కూల్ ప్రహరీ గోడ?

### పట్టించుకునే నాథుడే లేడా!

**గూడెం కొత్త వీధి పెన్ పవర్ ఆగస్టు 29**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని జాతీయ రహదారి నిర్మాణంలో చాపరాతిపాలెం గ్రామంలోని ప్రభుత్వ ఎంపీపీ స్కూల్ ప్రహరీ గోడ వరకు మట్టి తీసివేయడంతో ఆ గోడ కూలడానికి సిద్ధంగా ఉంది. అయితే దీనిని ఎవరు పట్టించుకోకపోవడంతో, గ్రామస్తులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఒక ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రహరీ గోడ కూలడానికి సిద్ధంగా ఉన్న దీనికి సంబంధించి నష్టపరిహారం ఎవరి ఖాతాలో ఎన్ హెచ్ 516 అధికారులు వేశారు అన్న విషయం తెలియకపోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ హెచ్ 516 అధికారులు ఈ ప్రహరీ గోడకు సంబంధించి నిధులు ఎవరి ఖాతాలో వేశారు అన్నదానిపై పూర్తిస్థాయిలో క్లారిటీ ఇవ్వకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న చాపరాతి పాలెం ఎంపీపీ పాఠశాల ప్రహరి గోడ పై చర్యలు తీసుకొని వెంటనే ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు స్కూలు యాజమాన్య కమిటీ కోరుతున్నారు.




## ఘనంగా శ్రీ మరిడిమాంబ తల్లి పండుగ



**పరవాడ ( పెన్ పవర్ )ఆగస్టు 29**

గ్రామ ప్రజల ఆరాధ్య దేవత శ్రీ మరిడిమాంబ తల్లి పండుగ గురువారం ఘనంగా జరిగింది. ఉదయం నుండే భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. కానుకలు సమర్పించి భక్తిశ్రద్ధతో పూజలు చేశాడు. పండుగ సందర్భంగా నిర్వాహకులు అమ్మవారి ఆలయాన్ని విద్యుత్తు దీపాలతోనూ పూలదండలతోనూ అందంగా అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద ప్రత్యేక ఏరట్లు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు చుక్క వెంకటరావు ఆహ్వానం మేరకు వైసీపీ సెంట్రల్ కమిటీ సభ్యులు పైల శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పండుగ మహోత్సవ సందర్భం గా ఏర్పాటు చేసిన అన్నస మారాధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్వహించే మరిడిమాంబ పండుగ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ, అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అమ్మవారి చల్లని చూపు ఈ ప్రాంత, గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , ఉప సర్పంచ్ బండారు రామారావు , వార్డు మెంబెర్లు పైల హరీష్, వర్రీ లక్ష్మీ అప్పల నాయుడు, పైల పైడం నాయుడు, చీపురుపల్లి శ్రీనివాసరావు, గండి రాము, చీపురుపల్లి సన్యాసిరావు, చుక్క తాతాజి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రిష్టి వరల్డ్ స్కూల్‌లో సంబరంగా జరిగిన తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం




**గాజువాక పెన్ పవర్, ఆగస్ట్ 29**

ఉక్కునగరం సెక్టర్ -11 లో గల శ్రిష్టి వరల్డ్ స్కూల్లో గురువారం తెలుగు భాషా దినోత్సవంజ మరియు జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు . కార్యక్రమంలో భాగంగా హెల్దీ స్నాక్స్ అనే థీమ్ తో ఒకటి, రెండు తరగతుల చదువుతున్న బాలబాలికలు మిల్లెట్స్ మరియు ప్రోటీన్లతో తయారుచేసిన హెల్దీ స్నాక్స్ ను ఇంటి వద్దనే తయారు చేసి తరగతి గదులలో ప్రదర్శించి, వీటినే స్నాక్స్ గా తింటే ఎంతో ఆరోగ్యంగా ఉండవచ్చునని సందేశాన్ని ఇచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవంజ సందర్భంగా ధ్యాన చంద్ చిత్రపటం తో పాటు మూడు, నాలుగు, ఐదు తరగతుల చదువుతున్న బాల బాలికలు తమకు ఇష్టమైన, అభిమానమైన క్రీడాకారులు యొక్క ఫోటోలు ధరించి క్రీడా ప్రాంగణమంతా మార్చింగ్ చేశారు. విద్య అంటే కేవలం పుస్తకాలను చదవడం మాత్రమే కాదు క్రీడా మైదానంలో ఆటలు, క్రీడలు ఆడటం కూడా విద్యలో భాగమని, తమ క్రీడా స్ఫూర్తిని చాటి చెప్పారు. అనంతరం జరిగిన తెలుగు భాషా దినోత్సవం లో భాగంగా గిడుగు వేంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలాభిషేకాన్ని చేస్తూ, వ్యవహారిక భాషా ఉద్యమానికి నాంది పలికి , తెలుగు భాషను ఉన్నతమైన స్థితిలో ఉంచడానికి కారకులైన గిడుగు రామమూర్తి పంతులు జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవడం మన తెలుగువారి ఆనవాయితీ అని చాటి చెబుతూ బాల బాలికలు ఉపన్యాసాల ద్వారా, పద్యాల ద్వారా, గేయాల ద్వారా, నృత్య రూపకాల ద్వారా, పేరడీ పాటల ద్వారా, కవితల ద్వారా తెలుగు భాష గొప్పతనాన్ని, తెలుగు భాష మాధుర్యాన్ని అందరికీ తెలియజేశారు. తెలుగు భాషో పాధ్యాయులు కూడా మాతృ భాష మాధుర్యాన్ని, తెలుగు భాష గొప్పతనాన్ని దేశభాషలందు తెలుగు లెస్స అని,ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని ఎందుకంటారో వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ఎగ్జిక్యూటివ్ ప్రిన్సిపల్ కిరణ్ దేవగిరి ని,తెలుగు విభాగం ఉపాధ్యాయులను, పీఈటీలు తిరుపతి రావు, రామ్మోహన్ రావు ను పాఠశాల డైరెక్టర్ పి. సుశీలా రాణి హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.




## అత్యంత వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 29**

శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో గురువారం ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన, జరిపించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసమూర్తి తెలియజేశారు. ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## తీవ్ర జ్వరంతో బాధపడుతున్న.. వైసీపీ నాయకుడుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 29**

గత కొద్దిరోజులగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న వైసీపీ యువ నాయకులు ముదుపాక శివని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ పరామర్శించారు. ఆయన పాటు మరి కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.



# వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు గిడుగు -జేసి డాక్టర్. అభిషేక్





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 29**

వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు గిడుగు రామమూర్తి అని జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ అన్నారు.గురువారం రామ మూర్తి జన్మదినం పురస్కరించుకొని కలెక్టరేట్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామమూర్తి చిత్రపటానికి సంయుక్త కలెక్టర్ డాక్టర్.ఎం.జే, అభిషేక్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జేసి మాట్లాడుతూ,తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు . గ్రాంథికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారంలో భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియజెప్పిన మహనీయుడని కొనియాడారు. అతనికి దగ్గరలో ఉన్న అడవుల్లో ఉండే సవరల భాష నేర్చుకొని వాళ్ళకు చదువు చెప్పాలనే కోరికతో తెలుగు, సవరభాషలు రెండూ వచ్చిన ఒక సవర వ్యవహర్తను ఇంట్లోనే పెట్టుకొని సవర భాష నేర్చుకున్నాడు. ఈ పరి శ్రమ చాలా ఏళ్ళు జరిగింది. సవర భాషలో పుస్తకాలు వ్రాసి, సొంత డబ్బుతో బళ్ళు పెట్టి, అధ్యాపకుల జీతాలు చెల్లించి, సవరలకు వాళ్ళ భాషలోనే చదువు చెప్పే ఏర్పాట్లు చేశాడు.ప్రభుత్వం వారు ఈ కృషికి మెచ్చి 1913 లో "రావు బహదూర్" బిరుదు ఇచ్చారని జేసి గుర్తు చేసారు.1863 ఆగష్టు 29 న జన్మించిన గిడుగు రామమూర్తి తెలుగు బాష అభివృద్ధికి చేసిన ఎనలేని కృషికి ప్రతిఫలంగా ప్రతి ఏడాది ఆయన జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామని జేసి వివరించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ బి. పద్మావతి,కలెక్టరేట్ ఎఒ ఎం.వి. అప్పారావు, ఉప తహసిల్దార్ చిన్ని కృష్ణ, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగష్టు 29**

జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో శుక్రవారం జరుగనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు.అదేవిధంగా భారీ వర్షాల నేపథ్యంలో మూడు రోజుల పాటు ఘాట్ రోడ్లలో భారీ వాహనాలు రాకపోకలు నిషేదించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.భారీ వాహన దారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని లేదా రాకపోకలు వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులు వారి వారి ప్రధాన కేంద్రాలలో అందుబాటులో ఉండాలని, ప్రత్యేక కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా ప్రజలేవ్వరూ ఎట్టి పరిస్థితులలోనూ వాగులు, ప్రవాహాలు దాటరాదని కలెక్టర్ సూచించారు.

# ఏఐఎస్ఎఫ్ నిరసన దీక్షకు మద్దతు

**అల్లూరి సీతారామ రాజు**

**జిల్లా ఆదివాసి సేన జిల్లా కన్వీనర్ రాజబాబు**




**పాడేరు,పెన్ పవర్ ఆగస్టు 29**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారుల పట్ల మరణాలు మెరుగైన విద్య వసతి గృహాలు బాత్రూం సమస్యలు సక్రమ భోజన మెను నీటి సమస్య పీజ్ రియెంబర్స్ మెంట్ ఉపాధ్యాయల నియామకాలు వంటి పలు అంశాల పట్ల ఏఐఎస్ఎఫ్ దీక్ష చేపట్టింది ఈ కార్యక్రమంలో భాగంగ మూడవ రోజు అల్లూరి సీతారామ జిల్లా ఆదివాసి సేన జిల్లా కన్వీనర్ రాజబాబు సంపూర్ణ మద్దతు తెలుపుతు విద్యర్థులకు కనీస సౌకార్యాలను వెంటనే అందివ్వాలని ఆదివాసి సేన జిల్లా కన్వీనర్ కోరుతు మద్దతు ఇచ్చారు.

# పిల్లి గెడ్డ,దుప్పుల వాడ గ్రామాలలో పీఎం జాన్ మాన్ పథకంపై అవగాహన సదస్సు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 29**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దుప్పుల వాడ పంచాయతీలో పిల్లిగెడ్డ, దుప్పుల వాడ గ్రామాల వద్ద స్థానిక సర్పంచ్ కేలేబు కుమారి, ప్రత్యేక అధికారి మండల విద్యాశాఖ అధికారి రామన్న ఆధ్వర్యంలో పీఎం జన్ మాన్ పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పివిటిజి గిరిజన తెగల అభివృద్ధి కోసం పీఎం జన్ మాన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకం ద్వారా పివిటిజి గిరిజనులను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.పీఎం జన్ మాన్ పథకం ద్వారా గ్రామంలో అందరికీ గృహాలు ఏర్పాటు చేయటం, డ్రైనేజీ, సిసి రోడ్లు, మంచినీటి సదుపాయం పాఠశాల విద్యుత్ ఇతర మౌలిక సదుపాయాలు ఈ పథకం ద్వారా కల్పించడం జరుగుతుందని దిన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పి.సోమరాజు సచివాలయం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ ద్వారా పంపిణీ చేసే రాజ్మా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీపీ బోయిన కుమారి**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 29**

గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రాజ్మా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గూడెం కొత్తవీధి ఎంపీపీ బోయిన కుమారి తెలిపారు. ఆమె గురువారం మొండిగడ్డ పంచాయతీ రైతు సేవ కేంద్రం వద్ద సబ్సిడీ ద్వారా పంపిణీ చేసే రాజ్మా విత్తనాలను, సూపర్ సర్పంచ్ హరిబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ శశాంక్ లతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సబ్సిడీ ద్వారా తీసుకున్న విత్తనాలను దళారుల మాటలు నమ్మి దళారులకు విక్రయించవద్దు అని, రాజ్మా విత్తనాలను వేసి ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకట్, కూటమి నాయకులు ఎం. కామరాజు రైతులు పాల్గొన్నారు.

# సంకాడ రైతు సేవా కేంద్రంలో రాజ్మా విత్తనాలను పంపిణీ






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ ఆగస్టు 29**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీలోని రైతు భరోసా కేంద్రం వద్ద స్థానిక సర్పంచ్ దేశగిరి నాగులమ్మ ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో సబ్సిడీ ద్వారా పంపిణీ చేసే రాజ్మా విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 90 శాతం సబ్సిడీ ద్వారా పంపిణీ చేసే రాజ్మా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, విత్తనాలను దళారులకు విక్రయించవద్దు అని, రైతులు ఈ పంట నమోదు చేయించుకుంటే విపత్కర పరిస్థితులలో పంట నష్టం సంభవిస్తే ప్రభుత్వం నుండి నష్టపరిహారం పొందే వీలు ఉంటుందని కావున రైతులు ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోత దేవుడు,ఎన్డీఏ కూటమి నాయకులు మామిడి నాగేంద్ర, దొంబూరు చిట్టిబాబు, ఎం లక్ష్మణరావు, రాజారావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ సాగిన కృష్ణ, మహిళా పోలీస్ మేనకా దేవి, ఇతర సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మరో ఇద్దరు విద్యార్థులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 25**

ఇటీవల విద్యార్థులు తీసుకున్న ఆహారం విషతుల్యమై ఆసుపత్రుల్లో చేరి డిశ్చార్జ్ అయిన మరో ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 50 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని డి.ఆర్.ఓ బి. పద్మావతి చెక్కుల రూపంలో అందజేశారు. ఈనెల 17వ తేదీన అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాస పట్నం గ్రామంలో ఒక అనాధ ఆశ్రమంలో తీసుకున్న ఆహారం విషతుల్యంగా మారి ముగ్గురు విద్యార్థులు చనిపోయిన విషయం తెలిసిందే. మిగిలిన విద్యార్థులందరూ వివిధ ఆస్పత్రుల్లో జాయిన్ అయిన విషయం కూడా విధితమే. మృతి చెందిన విద్యార్థుల కుటుంబీకులకు ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్ గ్రేషియో అందించడం జరిగింది. అదేవిధంగా తీవ్ర సమస్య ఎదుర్కొంటున్న 44 మందికి ప్రభుత్వం యాభై వేల రూపాయలు చొప్పున ఆర్థిక పరిహారాన్ని అందజేసింది. అందులో భాగంగా చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన మర్రి రంజిత్, కొర్ర సుశాంత్ కుటుంబ సభ్యులకు గురువారం డిఆర్ఓ తన చాంబర్ లో చెక్కులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ,ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అనుమతులు లేని అనధికార వసతి గృహాలలో చేరవద్దని విద్యార్థులకు,వారి తల్లిదండ్రులు,సంరక్షకులను కోరారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 29**

మండలం లోని మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలుగు భాషా పీతమహుడు గిడుగు వేంకట రామమూర్తి జయంతి సందర్భంగా గురువారం కాలేజీలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి. కృష్ణ మాతృ భాషా పర భాషా గా కాకుండా మన మాతృ భాషా గానే కాపాడుకోవల్సిన భాధ్యత మన అందరి పై ఉందన్నారు.ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ... గిడుగు రామమూర్తి తెలుగు భాషా గొప్పతనాన్ని ఔనూత్యాన్ని చాటి చెప్పారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే వి మహాలక్ష్మి, డాక్టర్ శ్రీదేవి, మంగమ్మ, పుష్ప, కుమారి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డౌనూరు, పి. మాకవరం, శరభన్నపాలెం నడింపాలెం, సి హెచ్ స్కూల్, తదితర ఆశ్రమ పాఠశాలల్లో తెలుగు భాషా ఉద్యమ పీతమహుడు, గిడుగు వేంకట రామమూర్తి జయంతి వేడుకలు జరిపి ఆయన గొప్పతనాన్ని కొనియాడారు ఈ కార్యక్రమం లో పలువురు ఉఫాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజ్మా విత్తనాలను రైతులకు పంపిణీ చేసిన సర్పంచ్ రాజు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ ఆగస్టు 29**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయతీలోని రైతు భరోసా కేంద్రం వద్ద స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు సబ్సిడీ ద్వారా పంపిణీ చేసే రాజ్మా విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90 శాతం సబ్సిడీ ద్వారా పంపిణీ చేసే రాజ్మా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, విత్తనాలను దళారులకు విక్రయించవద్దు అని, రైతులు ఈ పంట నమోదు చేయించుకుంటే విపత్కర పరిస్థితులలో పంట నష్టం సంభవిస్తే ప్రభుత్వం నుండి నష్టపరిహారం పొందే వీలు ఉంటుందని కావున రైతులు ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీదేవి,స్థానిక సెక్రటరీ నాయుడు, వార్డు సభ్యులు పాంగి పుల్లయ్య, మహిళా పోలీస్ పూజారి పద్మ,కూటమి నాయకులు పోతురాజు గోవిందు,జగన్ రైతులు పాల్గొన్నారు.

# 31న మండలానికి ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 29**

ఈనెల 31 శనివారం పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మండలానికి విచ్చేయనున్నట్టు ఎంపీపీ బడుగు రమేష్, జడ్పీటీసీ వారా నూకరాజు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారి మండలానికి విచ్చేయుచున్న పాడేరు శాసనసభ్యులు విశ్వేశ్వర రాజుకు మండల పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికేందుకు తరలి రావాలని వారు ఈ ప్రకటనలో కోరారు.



# సెప్టెంబర్ నెల సామాజిక పెన్షన్లు ఆగస్టు 31 నే పంపిణీ

**ప్రభుత్వం ఆదేశాలు పెన్షన్ దారులు గమనించాలి**

**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 29:**

సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం. ప్రతి నెలా 1వ తేదీన పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఈనెల 31వ తేదీనే (శనివారం) పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడం, ఆ రోజు ఉద్యోగులకు సెలవు దినం



కావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో లేకపోవడం వల్ల సామాజిక పెన్షన్లు ఆగస్టు 31వ తేదీన తీసుకోని వారికి తరువాత పింఛను అందిస్తారు. ఏ కారణం చేతనైనా 31వ తేదీన పెన్షన్లు అందకపోతే సెప్టెంబర్ 2వ తేదీన (సోమవారం) అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. కావున పెన్షన్ దారులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పలు సచివాలయాల సిబ్బంది కూడా ఇలా తెలియజేశారు.